గీతా పరిచయము



రచయిత: త్రిమత ఏకైక గురువు

ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త


ఇందూ జ్ఞాన ధర్మప్రదాత, సంచలనాత్మక రచయిత, త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

www.thraithashakam.org








గీతా పరిచయము

రచయిత : త్రిమత ఏకైక గురువు

ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త

ఇందూ జ్ఞాన ధర్మప్రదాత, సంచలనాత్మక రచయిత, త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు





ప్రచురించిన వారు

ఇందూ జ్ఞానవేదిక

(Estd in 1978 - Regd.No.: 168/2004)

త్రైత శకము–40 ఐదవ ముద్రణ : మే–2018

ప్రతులు : 1000 **వెల : 60 /-**

"ఇందూ జ్ఞానవేదిక" ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఇందూ సాంప్రదాయములు.
03) ఇందుత్వమును కాపాడుదాం.
04) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
05) హిందూమతములో కులవివక్ష.
06) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
07) శ్రీకృష్ణుడు దేవుడా! భగవంతుడా!!
08) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
09) ఏ మతములో ఎంత మతద్వేషము?
10) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
11) దైవగ్రంథములో సత్యాసత్య విచక్షణ.
12) దేవుని రాకకు ఇది సమయము కాదా!
13) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
14) దయ్యాల-భూతాల యదార్థ సంఘటనలు.
15) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
16) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
17) హేతువాద ప్రశ్నలు-సత్యవాద జవాబులు.
18) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
19) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
20) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.
21) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
22) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
23) కృష్ణ మూస (శ్రీకృష్ణ మరణము తర్వాత జీవితము)
24) స్వర్గము ఇంద్రలోకమా! నరకము యమరాజ్యమా!!
25) మూడు దైవ గ్రంథములు-మూడు ప్రథమ వాక్యములు.

26) తీర్పు-దేవుని తీర్పు.
27) గుత్తా.
28) ప్రబోధ
29) సుబోధ.
30) ఆదిత్య.
31) సమాధి.
32) తల్లి తండ్రి.
33) గీటురాయి.
34) త్రైతారాధన.
35) ధర్మచక్రము
36) ప్రసిద్ధి బోధ.
37) కర్మ పత్రము.
38) నీకు నా లేఖ.
39) ఒక్కడే ఇద్దరు.
40) దేవుని ముద్ర
41) భావము-భాష
42) కథల జ్ఞానము.
43) సత్యాన్వేషి కథ.
44) సిలువ దేవుడా?
45) ఆత్మలింగార్థము.
46) ప్రాథమిక జ్ఞానము.
47) విశ్వ విద్యాలయము
48) జీహాద్ అంటే యుద్ధమా?
49) జనన మరణ సిద్ధాంతము.
50) మతాతీత దేవుని మార్గము.
51) దేవుని చిహ్నము.
52) మతము-పథము.
53) ద్రావిడ బ్రాహ్మణ.
54) ప్రవక్తలు ఎవరు?
55) ధర్మశాస్త్రము ఏది?
56) దేవుని గుర్తు-963.
57) ఇందువు క్రైస్తవుడా?
58) నాస్తికులు-ఆస్తికులు.
59) ప్రబోధ తరంగాలు.
60) గీతా పరిచయము
61) త్రైత సిద్ధాంతము.
62) వార్తకుడు-వర్తకుడు.
63) ధర్మము-అధర్మము.
64) తత్త్వముల జ్ఞానము.
65) మరణ రహస్యము.
66) పునర్జన్మ రహస్యము.
67) గురు ప్రార్థనామంజరి.
68) సామెతల జ్ఞానము.
69) పొడుపు కథల జ్ఞానము.
70) ఏది నిజమైన జ్ఞానము?
71) నిగూఢ తత్త్వార్థ బోధిని.
72) దేవాలయ రహస్యములు
73) ప్రబోధానందం నాటికలు.
74) హేతువాదము-ప్రతివాదము.
75) మత మార్పిడి దైవద్రోహము.
76) నాది లోచన-నీది ఆలోచన

77) ద్యానము-ప్రార్థన-నమాజ్.
78) సాయిబాబా దేవుడా! కాదా?
79) లు అంటే ఏమిటి? (తెలుగు)
80) చెట్టుముందా! విత్తుముందా?
81) గీతం-గీత (పాటల జ్ఞానము).
82) మరణము తర్వాత జీవితము.
83) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.
84) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
85) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
86) ఒక మాట మూడు గ్రంథములు.
87) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
88) ఏసు చనిపోయాడా? చంపబడ్డాడా?
89) ఏది సత్యము-ఏది అసత్యము.
90) ఒక వ్యక్తి రెండు కోణములు.
91) అంతిమ దైవగ్రంథములో వజ్ర వాక్యములు.
92) బ్రహ్మ-రావణబ్రహ్మ-భగవాన్ రావణబ్రహ్మ.
93) ద్వితీయ దైవగ్రంథములో రత్న వాక్యములు.
94) హిందూ ధర్మమునకు రక్షణ అవసరమా?
95) వేదములు మనిషికి అవసరమా?
96) ఉపనిషత్తులలో లోపాలు.
97) సుప్రసిద్ధి బోధ.
98) సిద్ధి బోధ.
99) ప్రవచన మాలిక
100) సత్యార్థ ప్రకాశికలో సత్యమెంత.
101) రూపము మారిన గీత.
102) సున్న.
103) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.

01. గుర్తింపబడనివాడు గురువు.
02. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
03. ద్వితీయుడు-అద్వితీయుడు.
04. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
05. మాయకుడు-అమాయకుడు.
06. తల్లి తండ్రి-గురువు దైవము.
07. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
08. మతములలో పవిత్రయుద్ధము.
09. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
10. దేశం మోసం-దేహం మోహం.
11. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
12. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
13. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
14. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
15. మాయ మర్మము- ఆత్మ ధర్మము.
16. బయటి సమాజం-లోపలి సమాజం.
17. దేవుని జ్ఞానము-మాయ మహత్యము.
18. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
19. సహజ మరణం- తాత్కాలిక మరణం.
20. మేఘం ఒకభూతం- రోగం ఒకభూతం.
21. కర్మ లేని కృష్ణుడు-కర్మ ఉన్న కృష్ణుడు.
22. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం).
23. శ్రీకృష్ణుడు చనిపోయాడా? చంపబడ్డాడా?
24. అంతిమ గ్రంథములో ప్రథమ వాక్యములు.
25. ఇచ్ఛాధీన కార్యములు-అనిచ్ఛాధీన కార్యములు.
26. టక్కుటమారా, ఇంద్రజాల మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.

27. ఆత్మ.
28. తాత.
29. తల్లి.
30. భయం.
31. ఆత్మపని.
32. బట్టతల.
33. యాదవ్.
34. జ్ఞానశక్తి.
35. సమాధి.
36. 6-3=6.
37. సంతకము.
38. ప్రభు-ప్రజ.
39. త్రైతశకము.
40. తోలేవాడు.
41. తల్లి తండ్రి.
42. నటించే ఆత్మ.
43. సంచిత కర్మ.
44. గురు చిహ్నం.
45. ఆస్తి-దోస్తి.
46. వెలుగుబంటు.
47. ధర్మచక్రము.
48. దైవగ్రంథము.
49. భక్తి-శ్రద్ధలు.
50. పురుషోత్తమ.
51. మతద్వేషము.
52. గ్రాహిత శక్తి
53. ఆడించే ఆత్మ.
54. ఏది శాస్త్రము?
55. భగవంతుడు.
56. ఏది ధర్మము?
57. గురుపౌర్ణమి.
58. శ్రీకృష్ణాష్టమి.
59. గోరు-గురు.
60. దశ-దిశలు.
61. మాట-మందు.
52. సృష్ఠి-సృష్ఠికర్త.
63. కలియుగము.
64. సేవా శాతము.
65. ప్రకృతి-వికృతి.
66. పైత్యం-సైత్యం.
67. నైజం-సహజం.
68. భక్తి-భయము.
69. సాంప్రదాయము.
70. అదురు-బెదురు.
71. నీ వెనుక వాడు.
72. శవము-శివము.
73. శైవము-వైష్ణవము.
74. ధర్మము-అధర్మము.
75. ద్రావిడులు-ఆర్యులు.
76. కాయ-పండు-కాయ.
77. యుగము-యోగము.
78. దేవునికి మతమున్నదా?
79. కర్మ మర్మము.
80. పుట్టుట-గిట్టుట.
81. ఏకత-ఏకాగ్రత.

82. చమత్కార ఆత్మ.
83. నిదర్శ - నిరూప.
84. గురువు ఎవరు?
85. త్రైత సిద్ధాంతము.
86. స్త్రీ / పు - లింగము.
87. జీర్ణ+ఆశయము.
88. శ్రీకృష్ణుడు ఎవరు?
89. ఆట-దోబూచులాట.
90. ప్రజలు-మానవులు.
91. దంతము-అంతము.
92. మతము-పథము.
93. ఏడు ఆకాశములు.
94. అర్థము-అపార్థము.
95. మూడు గ్రంథములు.
96. గ్రంథము - బోధ.
97 ప్రభువు-ప్రభుత్వం.
98. జ్ఞానము-విజ్ఞానము.
99. వార-మాస-వత్సర.
100. భూతం-మహాభూతం.
101. సేకూవలి-కూలిసేవా.
102. ఆత్మకు వెంట్రుక గుర్తు.
103. కోడిపుంజు-పాదరసము.
104. ఇందూ మహాసముద్రము.
105. శ్రీకృష్ణజన్మ మధుర.
106. అధర్మ ఆరాధనలు.
107. పుస్తకము-గ్రంథము.
108. హరికాలు-హరచేయి.
109. పుట్టగోసి-మొలత్రాడు.
110. 1 2 3 గురుపౌర్ణమి.
111. క్షమించరాని పాపము.
112. మరణము-శరీరము.
113. దివ్యఖురాన్-హదీసు.
114. ఇందువు-హిందువు.
115. సుఖము-ఆనందము.
116. కాలజ్ఞాన వాక్యములు.
117. భౌతికము-అభౌతికము.
118. దేవుని ఆజ్ఞ-మరణము.
119. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
120. చంద్రాకారము (బట్టతల).
121. జ్ఞానము కబ్జా అయ్యింది!
122. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
123. మత సామరస్యం.
124. మోక్షము-మోసము.
125. అక్షర జ్ఞానము.
126. లలా జలము.
127. దైవ ధర్మములు-మత సాంప్రదాయములు
128. ఆహారము నీకా! నీ ఆత్మకా!!
129. మాత్ర-మందు.
130. కాలచక్రం.
131. బ్రహ్మవిద్య.
132. శక్తి.
133. పౌర్ణమి-అమావాస్య.
134. ఈశ్వర-పరమేశ్వర.
135. పురుషోత్తమ-శ్రీరామ.
136. దేవునికి ఒక్కడే కుమారుడు-
దేవునికి అనేకమంది కుమారులు.
137. జలం.
138. ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.

ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

08



ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

ఇందూ జ్ఞానవేదిక శాఖ
అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

కె.లక్ష్మీనారాయణాచారి (ప్రెసిడెంట్)
ధర్మవరం, అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968, 92900 12413, 94406 01136

టి. సూర్యనారాయణ (సూర్య మీ సేవా)
పామిడి, గుత్తిరోడ్, అనంతపురం జిల్లా
Cell : 9885250967

ఇందూ ధరణి జనరల్ స్టోర్స్
(పి. శివరామ్ ప్రసాద్)
పామిడి, గుత్తిరోడ్, అనంతపురం జిల్లా
Cell : 9030057963, 9063504963

బి. ఆదిశేషయ్య (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

పి. ఆదినారాయణ (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

ఎ. నాగేంద్ర (ప్రెసిడెంట్)
క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

పి. నాగయ్య (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

ఇందూ జ్ఞానవేదిక (Head Office)
చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం,
Cell:94910 40963, 90329 63963, 98485 90172.

డి. గోపికృష్ణ
హుజురాబాద్, కరీంనగర్ జిల్లా, T.S
Cell : 9989202003, 9542061601

కె.వెంకటేశ్వర్లు (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

కె.అశోక్‌బాబు (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

వి. రామక్రిష్టన్ (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం, చిత్తూరు జిల్లా. Cell : 96527 55110

డి. బాలాజీ (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

బాలం లక్ష్మీనరసింహులు (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

టి.వి. రమణ (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 07406039453.

డి. వరుణ్ కుమార్ శ్రేష్ఠి (ప్రెసిడెంట్)
పులివెందుల , కడప (జిల్లా).
Cell : 9293199539, 9985714382

P.M.H **నాయుడు**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా).
Cell : 9440490963

P. **రామకృష్ణారెడ్డి**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా)
Cell : 9666202963

శ్రీ ప్రబోధ క్లీనిక్
U. జనార్ధన్ (R.M.P)
ఆటోనగర్, కోయిలకుంట్ల (మం),
కర్నూలు (జిల్లా) Cell : 9491851911

డా॥యం. వెంకటేశ్వర రావు (ప్రెసిడెంట్)
MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 7989100433, 9246770277.

అనమల మహేశ్వర్ (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), గూడూరు, నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

రౌతు శ్రీనివాసరావు (ప్రెసిడెంట్)
దర్గామాన్యం, గుంటూరు (జిల్లా).
Cell : 9948014366, 9052870853

ఘడియం. పెద్దరెడ్డి (ప్రెసిడెంట్)
నరసరావుపేట, గుంటూరు (జిల్లా).
Cell : 9989204097, 9505904097

నర్రా శ్రీనివాస్ రెడ్డి
కంభం (మం), ప్రకాశం (జిల్లా).
Cell :9849883261, 8142853311, 8187084516

తలారి గంగాధర్
గుడిపాటి గడ్డ, నంద్యాల టౌన్
Cell: 9491846282, 7671963963

Y. రవిశేఖర్ రెడ్డి
పెద్దకొట్టాల (గ్రా), నంద్యాల (మం)
కర్నూలు (జిల్లా).
Cell : 9440420240, 9885385215

టి. ఉదయకుమార్ (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

ఇందూ జ్ఞానవేదిక శాఖ
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

ఎన్.బి. నాయక్ (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము
మజ్జివలస (గ్రా, పోస్టు),
భీమిలి (మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

వి. శంకర రావు (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

తులసీ రావు
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.



యస్. అనిల్‌కుమార్
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252, 9640526520, 7396038888

బండారు సత్యనారాయణ
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

ఎన్.వి. రామకృష్ణ (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

చెల్లారపు అప్పల నాయుడు
చెల్లారపు వలస (గ్రా),
బొబ్బిలి (మం), విజయనగరం జిల్లా.
Cell:9494853773, 8465860706

ఇందూ జ్ఞానవేదిక శాఖ
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

షేక్ అమీర్ అలీ (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505989898, 9505768181

షఫీ షేక్ (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

షేక్ ఇబ్రహీం (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

యం. అల్లీపీర్ (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

ఇందూ జ్ఞానవేదిక శాఖ
కొత్తకోట, మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815, 9440655409, 9701261165

యం. మురళి (Cell : 97057 16469)
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.

యం. జైరాంనాయక్
పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

జి. సాయిశంకర్ శ్రేష్ఠి (టీచర్)
అచ్చంపేట, మహబూబ్ నగర్ (జి)
Cell : 9948947630, 9640717574

పోటు వెంకటేశ్వర్లు (గురూజీ) (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

బి. దేవేందర్
భువనగిరి టౌన్, నల్గొండ జిల్లా.
Cell:9948060838, 9704885964, 9848741703

ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి
శ్రీకృష్ణ మెడికల్స్ & జనరల్స్
పటేల్ నగర్, 3వ క్రాస్ హొస్పేట,
బళ్ళారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

A.V. LAKSHMI NARAYANA
San Antonio, TEXAS, U.S.A
+1(210) 714 9696, +1(210) 527 3436

K.SIVA KRISHNA
Atlanta, GEORGIA, U.S.A
+1(404) 551 3297, +1(470) 658 7635

మొదటి పరిచయము

పూర్వకాలములో అన్ని మతములకంటే ముందు పుట్టినది, అన్ని మతములకంటే పెద్దది ఒక్క ఇందూమతమేనని చెప్పుటలో సంశయము లేదు. కృతయుగమునుండే ఇందూమతము గలదు. పూర్వము ఏ ఇతర మతములు లేని కాలములో ఇందూమతము ప్రపంచ వ్యాప్తముగా ఉండెడిది. ప్రపంచములో మొదటి దేవాలయము ఆకారములేని గుండును దేవునిగ ప్రతిష్ఠించి ఆరాధించబడినది. ప్రపంచములో మొదటి బోధ భగవద్గీత సారాంశము. భగవద్గీత ద్వాపర యుగములో శ్రీకృష్ణుడు అర్జునునకు చెప్పడమేకాక సృష్ఠి ఆదిలోనే దేవుడు సూర్యునకు తెల్పినది. గీత ఆదిలోనే చెప్పబడగా ఆదినుండి ఇందూమతము గలదు. కాలక్రమమున ఇందూ మతము అనేక మతములుగ చీలిపోయినది. ఇందూమతము అనగ దేవుని విషయమును తెల్పుమతమని అర్థము. **"ఇందు"** అనగా దేవుని జ్ఞానమని అర్థము. దీని ప్రకారము ప్రస్తుత కాలములో క్రైస్తవ, ఇస్లామ్ మతములుండి నప్పటికీ అవన్నియూ సృష్ఠికర్త అయిన దేవున్ని గురించి తెల్పునవే కావున ఆ మతములు కూడా ఇందూమతములోని అంతర్ భాగములనే చెప్ప వచ్చును. అలాగే క్రైస్తవ, ఇస్లామ్ మతములలోని బోధలు రూపనామములు లేని సర్వవ్యాపి అయిన దేవున్ని గురించి తెల్పునవే కావున అవి కూడా గీతలోని అంతర్భాగములనియే చెప్పవచ్చును.

ఇతర మతములలోని అర్థము, ఆరాధనా జ్ఞానమును కల్గియున్నది భగవద్గీత. అన్ని మతముల సారాంశము ఇందూమతములో ఉండగా, అన్ని మతముల జ్ఞానము భగవద్గీతలో గలదు. సర్వమత జ్ఞానము కల్గిన గీత నేడు ఇందూమతములో ఉండినప్పటికీ ఇందూమతములో జ్ఞానము తెలియని ప్రజలు తమ మతము యొక్క ఔన్నత్యమును తెలియలేక తమ మతము

పేరునే మరచిపోయి చివరకు హిందువులైనారు. హిందువులు కూడా ఇందూమతము లోని భాగస్వాములే అయినప్పటికీ మిగతా మతములకంటే వెనుకబడి యుండడము, జ్ఞానహీనులు కావడము వలనను హిందూమతము క్షీణించుటకు కారణమైనది. నేడు భారత దేశములో హిందువులుగనున్న ఎందరో క్రైస్తవులుగా, ముస్లీమ్‌లుగా మారిపోవడము జరుగుచున్నదని ఒప్పుకోక తప్పదు. ఒకప్పుడు దైవమార్గములో అందరికీ మార్గదర్శకమైన ఇందూమతము నేడు హిందూమతముగా మారిపోయి జ్ఞానమార్గములో వెనుకబడిపోవడము, హిందుమత గురువులలో ఐక్యతలేక భగవద్గీతకు అన్యముగ బోధించుట వలనను, హిందూ మతములోని ప్రజలకు తమకు మూలగ్రంథమేదో తెలియక గీతను వదలి భారత రామాయణ పురాణములను ఆశ్రయించుట వలనను హిందూమతము క్షీణించుటకు అవకాశమేర్పడినది.

క్రైస్తవులకు మేము క్రైస్తవులమని తెలుసు, వారికి మూలగ్రంథము **"పరిశుద్ధ బైబిలు"** అని తెలుసును. మహ్మదీయులకు మేము ముస్లీమ్‌లమని తెలుసును, వారి మూల గ్రంథము **"పవిత్ర ఖురాన్"** అని తెలుసును. హిందువులలో కొందరికి తప్ప చాలామందికి వారిది హిందూమతమనిగాని, వారికి మూల గ్రంథము **"భగవద్గీత"** అనిగాని తెలియదు. క్రైస్తవులు బైబిలును, ముస్లీమ్‌లు ఖురాన్‌ను ఎంతో పవిత్రముగా చెప్పుకొందురు. ఆ గ్రంథములను మించినవి లేవని వారు చెప్పుకొనుచుండగా, వారి హృదయములలో వారి మూల గ్రంథములకు గొప్పస్థానముండగా, హిందువులలో భగవద్గీతకు గొప్ప స్థానము లేకుండాపోయినది. అన్ని మతములకు మూలగ్రంథమైన భగవద్గీతను ప్రక్కన పెట్టి భాగవతమును గొప్పగ చెప్పుకొనువారు హిందువులలో చాలామంది గలరు. ఇందూమతములోని గురువులు భగవద్గీతకంటే

ఎక్కువగా పురాణములను చెప్పుటచేత, గీతకిచ్చిన స్థానమునే కల్పిత కథలకు, పురాణములకు ఇచ్చుటవలనను అన్నిటిలో గీత కూడా ఒకటైపోయినది. భగవద్గీతకు హిందూ మతములో ప్రత్యేక స్థానము లేకపోవడము వలన, హిందూమతమునకు పైన **ఆధారము**, క్రింద **పునాది** తెలియకుండా పోవుట వలన హిందూమతము క్షీణించు అవకాశమేర్పడినది.

భగవద్గీత సర్వమానవులకు, అన్ని మతములలోని వారికి తెల్పిన హద్దని, మానవాళికి, మాయకు మధ్యలో గీచిన గీతయని, ఒక్క హిందూ మతములోని వారికే కాదనీ, అన్ని మతములలోని ఇందువులకని (జ్ఞానులకని) తెలియునట్లు వ్రాయబడినదే **త్రైత సిద్ధాంత భగవద్గీత!** అందరికీ సంబంధించిన భగవద్గీతంటే ఏమిటో తెలియాలంటే ముందు ఈ **"గీతా పరిచయము"** చదువవలసిందే!! గీతా పరిచయము మొదట చదువుట వలన అన్ని మతముల వారికి గీత యొక్క స్వరూపమేమిటో తెలియగలదు. గీతా పరిచయములో అనేక సంశయములు, అనేక ప్రశ్నలు సృష్టించబడి, భగవద్గీతలో వాటికి సమాధానములు తెలుపబడినవి. **అందువలన చూపు గీతా పరిచయము కాగా, దృశ్యము భగవద్గీత అయినది.** ఒక విషయము తెలియుటకు మొదట, తెలియువాడు, తర్వాత తెలియబడునది రెండూ అవసరమున్నట్లు గీత యొక్క విషయము తెలియుటకు, **మొదట గీతా పరిచయము తర్వాత త్రైతసిద్ధాంత భగవద్గీత అవసరము.** ఈ రెండు తెలిస్తే భూమి మీద మతములంటే ఏమిటో, మనుషులంటే ఏమిటో తెలియగలదు. తర్వాత అన్నిటికీ మూలపురుషుడైన **దేవుడు** తెలియగలడు.



గీతా పరిచయము

భూమి మీద గల జీవరాసులలో మనిషి అన్నిటికంటే ఎక్కువ బుద్ధిబలము కలవాడు. బుద్ధిలో అన్నిటికంటే గొప్పవాడైన మానవుడు, అన్నిరంగములలో అతి సూక్ష్మాతి సూక్ష్మముగా యోచించగల్గుచున్నాడు. కానీ ఒకేఒక **ఆధ్యాత్మికరంగములో** మాత్రము హీనాతిహీనముగా వెనుకబడి ఉన్నాడు. ఉదాహరణకు ఒక న్యాయవాది (అడ్వకేట్) ఉన్నాడనుకొందాము. అతడు అన్యాయపరుని వైపు వాదించుటకు ఒప్పుకొని, తన బుద్ధిచేత అన్యాయమును, న్యాయముగ వర్ణించి, తన క్లైంట్ చేసినది న్యాయమనిపించి శిక్షనుండి తప్పించగల్గుచున్నాడు. అలాగే ఒక డాక్టరు తన దగ్గరకు వచ్చిన రోగియొక్క భయంకర రోగమును సహితము, తన తెలివితో వైద్యము చేసి నయము చేయగల్గుచున్నాడు. పోలికలేని క్రొత్తరోగమును బుద్ధితో యోచించి పోగొట్టిన వైద్యుడుగాని, అన్యాయమును న్యాయమన్నట్లు వాదించి గెలిచిన న్యాయవాదిగాని, ఇంకా ఎంతో తెలివిగలవారు గాని, దైవసంబంధమైన విషయములవద్ద మాత్రము పూర్తి తెలివి తక్కువవారై, ఏమాత్రము గ్రహించలేనివారై పోవుచున్నారు. ప్రపంచ విషయములలో వికసించిన బుద్ధి, పరమాత్మ విషయములలో మాత్రము ముకుళించుకొని పోవుచున్నది. మానవుడు ప్రపంచ విషయములలో ఎంతో అభివృద్ధి చెందుచూ పూర్వము లేనివి, ఎవరికీ తెలియనివి అయిన ఎన్నో క్రొత్త సిద్ధాంతములను, క్రొత్త యంత్రములను కనుగొనుచున్నప్పటికీ, ఆధ్యాత్మిక విషయములలో మాత్రము పూర్వమున్నవి మరియు పూర్వము అందరికీ తెలిసిన విషయములను కూడా గ్రహించలేక పోవుచున్నాడు. ప్రపంచ విషయములను ఎన్నిటినో తెలిసిన వాడైనా, పరమాత్మ విషయములను ఎందుకు తెలియలేక పోవుచున్నాడో కూడా గ్రహించలేక, దైవ విషయములలో పూర్తి పొరబడుచున్నాడు. అక్షరము

లను నేర్చినంత మాత్రముననే అన్ని పట్టాలు వచ్చినట్లు తలచువానిలాగ, తనకున్న కొద్ది భక్తితోనే తనకు పూర్తి జ్ఞానము తెలుసుననుకొనుచున్నాడు.

ఈనాటి మానవుని బుద్ధికి ఆధ్యాత్మిక విషయములలో పూర్తిస్థాయి అవగాహన లేకుడాపోవుచున్నది. ఉదాహరణకు ఒక దారిలో ఇద్దరు స్త్రీలు పోవుచున్నారు. అదే దారిలోనే ముగ్గురు వ్యక్తులు కూర్చొని ఉన్నారు. ఫర్లాంగు దూరములో వస్తున్న ఇద్దరు స్త్రీలలో ఒకరు స్త్రీకాగా, ఒకరు నపుంసకుడై ఉండెను. చీర, రవిక కట్టడములోను, వేషధారణలోను, అలంకారములోను నపుంసకుడు స్త్రీతో సమానముగా ఉండుట వలన దూరమునుండి చూచినపుడు ఇద్దరిని స్త్రీలనుకోవడములో తప్పులేదు. మొదట ఇద్దరిని, స్త్రీలని దారి ప్రక్కన కూర్చున్న వారనుకున్నారు. ఆ స్త్రీలు కొంత దగ్గరవుతూనే ముగ్గురిలో ఒకటవ వాడు, వారిలోని నడక, ముఖ వర్చస్సు యొక్క కొద్దిపాటి వ్యత్యాసమును బట్టి వస్తున్నది ఇద్దరు స్త్రీలుకాదు, అందులో ఒకరు మాత్రము స్త్రీ కాగా ఒకరు నపుంసకుడని చెప్పాడు. ఆ మాటవిన్న రెండవవాడు, మూడవవాడు వారిలోని వ్యత్యాసమును కనుగొనలేక, "కాదు ఇద్దరూ స్త్రీలే" అన్నారట. ఇలా వారనుకొన్న కొద్దిసేపటికే దారిన పోయే ఆ ఇద్దరు దగ్గరకొచ్చారు. దగ్గరగా చూచిన రెండవ వానికి కొంత అర్థమైపోయి ఒకరు నపుంసకుడే అని నిర్ధారణ కొచ్చాడు, కాని పైకి ఒప్పుకోలేదు. ఇంతసేపు కాదని ఇపుడు ఒప్పుకుంటే తనకు విలువుండదనుకొన్నాడు. మూడవవాడు మాత్రము చాలా తెలివి తక్కువవాడు కాబోలు అప్పటికి కూడా వానికి అర్థము కాలేదు. వారిలోని తేడాను కనుగొనలేకపోయాడు. మొదటివాడు ఎన్నో తేడాలు చెప్పు చున్నప్పటికీ, మూడవ వానికి ఏమాత్రము అర్థము కాలేదు. పైకి కనిపించు

ఆకారములే ముఖ్యమనుకొన్నాడు. లోపలగల లింగభేదమును గ్రహించలేక పోయాడు. చివరకు ఈ విధముగ "ఏమి చెప్పినా ఒప్పుకోను, ప్రత్యక్షముగ చీరకట్టుకున్న ఆడవారు కనిపిస్తుంటే ఎలా కాదనాలి? నేను నమ్మనుగాక నమ్మను. చెవులకు కమ్మలు, చేతులకు గాజులు, కాళ్లకు మెట్టెలు, మెడలో మంగళసూత్రము ఇన్ని ఉంటే ఆడది కాదంటావా నీకు బుద్ధిలేదు పో!" అన్నాడు. రెండవవాడు మాత్రము మొదటివాని మాటను లోపల ఒప్పుకొని నప్పటికీ, బయటికి మాత్రము మూడవవాడు చెప్పినదే నిజమన్నాడు. వారి వాదనను చూచి మొదటివాడు వీరెంతో తెలివి తక్కువవారని, వీరితో వాదించుటకంటే ఊరకుండుట మంచిది అనుకొన్నాడు.

ఈ విధముగనే జగతిలో మూడు రకముల మనుషులున్నారు. సత్యమును గ్రహించినవారు ఒకరకము, సత్యమును గ్రహించి పైకి ఒప్పుకోలేని వారు రెండవ రకము, సత్యమును గ్రహించలేక, తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లన్నట్లు కొంతయినా వెనుదిరిగి ఆలోచిస్తామనుకోక, తనకు తెలిసినదే సత్యమని మొండిగ వాదించువారు మూడవ రకము. దైవ విషయములో సత్యమును తెలిసినవారు కోటికి ఒకరు అరుదుగా ఉండగ, అంతరంగములో సత్యమును ఒప్పుకొని బయట ఒప్పుకోనివారు కొందరున్నారు. సత్యమును ఏమాత్రము గ్రహించలేక మొండిగా వాదించు వారు ఎందరో గలరు. దైవ మార్గములో సత్యమునే తెలియాలని పట్టుదల గలిగి సత్యాన్వేషియై, సత్యమును తెలిసినవాడు కోటికొకడుండడము అరుదైన విషయమే. భూమిమీద సత్యమును తెలిసినవాడు అరుదుగా ఎవడో ఒకడుండవచ్చును. వానిని దారిలోనున్న మొదటివానిగా చెప్పుకోవచ్చును. మొదటినుండి తమకు జ్ఞానము తెలుసునని చెప్పుకొనుచు గురువులుగా,

స్వాములుగా, ఆధ్యాత్మికవేత్తలుగా చలామణి అయిన వారికి దైవమార్గములో కొంత తెలిసివుండుట వలన చివరకు తమ జ్ఞానము తప్పని, సత్యాన్వేషి చెప్పిన జ్ఞానమే నిజమైనదని తెలిసి, పైకి ఒప్పుకొంటే ప్రజలలో ఇంతవరకున్న గౌరవము తగ్గునని, మొదటినుండి తాము చెప్పుచున్నదే చెప్పుచుందురు. తమలోని పొరపాటు బయటపడకుండా, తాము బయటపడకుండా తెలిసి కూడా అసత్య వచనములాడుచుందురు. ఇటువంటి వారు దారిలోని రెండవ రకము వారు. సత్యమును ఏమాత్రము ఎప్పటికీ గ్రహించలేక తమకున్న కొద్దిపాటి జ్ఞానమే గొప్పదనుకొని, తాము చేయు ఆచరణయే సరియైనదను కొని, ఎవరేమి చెప్పిన విననివారు గలరు. ఇటువంటి వారిని దారిలోని మూడవరకము వారిగా లెక్కించవచ్చును.

దారిలో వస్తున్నవారు వేషభూషణములలో స్త్రీలే అయినప్పటికీ వారి భౌతిక శరీరములలో తేడా గలదు. ఇద్దరిలో ఒకరు స్త్రీకాగా రెండవ వారు నపుంసకులు. నపుంసకుని శరీరము పురుషాంగము కల్గియుండట వలన నపుంసకుడిని స్త్రీ అనలేము. పైకి కనిపించుటకు అన్నివిధములా స్త్రీవలె ఉన్నప్పటికీ లోపల మాత్రము శరీరము వేరుగా ఉన్నది. మొదట దూరమునుండి చూచినపుడు గుర్తించలేక స్త్రీలనుకొనిన ఫరవాలేదు గానీ, దగ్గరికి వచ్చిన తర్వాత కూడా గుర్తించలేని వారిని తెలివితక్కువ వారని చెప్పవచ్చును. అంతేగాక గుడ్డలూడదీసి చూచినప్పటికీ స్త్రీపురుషుల తేడాను గుర్తించలేని వారిని మరీ మూర్ఖులని చెప్పవచ్చును. దారిలో వస్తున్న స్త్రీలు కనిపించినట్లే, భూమి మీద పైకి కనిపించుటకు ఆకారములో ఒకే పోలిక కల్గిన రెండు రకముల తేడాలున్న పుస్తకములు గలవు. వాటిని చూచువారు కూడా మూడు రకముల వారు గలరు. పుస్తకములు ఒకే ఆకారములు

న్నప్పటికీ వాటిలోపల తేడాలున్నవని చెప్పు మొదటి రకము వారూ గలరు. అలాగే ఆ తేడాను మొదట గుర్తించలేక పోయినప్పటికి తర్వాత గుర్తించి, ఆ విషయమును బయటికి ఒప్పుకోక ముందునుండి చెప్పుమాటనే చెప్పు రెండవ రకమువారూ గలరు. పుస్తకములు అన్నీ ఒకరకముగానే ఉన్నవి కదా! అని వాటి తేడాను ఏమాత్రము ఒప్పుకోని మూడవ రకమువారు కూడా గలరు.

భూమి మీద పుస్తకములు అన్నియూ ఒకే ఆకారము కల్గి ఉన్నప్పటికీ వాటిలోని విషయములను బట్టి పురాణములు, శాస్త్రములని రెండు రకములుగా విభజింపవచ్చును. కనిపించుటకు అన్నీ పుస్తకములే అయినప్పటికి, వాటిలోని విషయములనుబట్టి పురాణములని, శాస్త్రములని విభజించుకొని గుర్తించు మొదటిరకము మనుషులుగలరు. మొదట అన్నీ పుస్తకములేకదా! అది శాస్త్రమైతే ఇది ఎందుకు శాస్త్రముకాదని వాదిస్తూ, చివరకు వాటి తేడాను గమనించి బయటపడక, ముందు మాటనే మాట్లాడుచుపోవు రెండవ రకము వారు గలరు. అలాగే వాటి తేడాను కనుగొనలేక అన్నీ ఒకటే కదా! అని మొండిగా వాదించు మూడవ రకము వారూ గలరు.

పురాణములలోని విషయములు వేరని, శాస్త్రములలోని విషయములు వేరని తేల్చి చెప్పువారున్నప్పటికీ, వాటి తేడాను వివరిస్తున్నప్పటికీ, మొదట కాదని కొంతకాలమునకు తమ మనసులో సత్యమును గ్రహించిన వారు పురాణములను విడువలేక పైకి అన్ని ఒకే దారి చూపుచున్నవి, ఏమీ తేడాలేదని చెప్పుకొనువారు గలరు. పురాణములను బోధించుచూ పురాణములలో ఎంతో పేరుగాంచిన వారు, పురాణములు

కాలక్షేపమునకే గాని **కర్మక్షేపమునకు పనికిరావని,** చివరికి తెలిసి కూడ మధ్యలో పురాణముల గూర్చి తక్కువగ చెప్పితే, ఇంతవరకు గొప్పవని చెప్పిన తమకు విలువుండదని, బయటికి వాటిని గొప్పగనే చెప్పుచుందురు. కొంత మనసులో పురాణములకంటే శాస్త్రములు గొప్పవని తోచు చున్నప్పటికీ, తమ బయటి గౌరవము కొరకు పురాణములను విడువలేని వారు చాలామంది కలరు. మనుషులను ఇంతగా చిక్కుబెట్టు పురాణములను, శాస్త్రములను గురించి తెలుసుకొందాము.

ఒక విషయమును గురించి చెప్పునపుడు నోటితో చెప్పితే ఆ మాట ఆ సమయములోనే, ఆ ప్రాంతములోనే వినిపించగలదు. అలా కాకుండా చెప్పిన విషయము ఎల్లప్పుడు అన్నిప్రాంతములలో తెలియాలంటే అది గ్రంథరూపము కావాలి. పుస్తకరూపమైన విషయము పుస్తకమున్నంత వరకు ఉండగలదు. అటువంటి పుస్తకములు రెండు రకములు గలవు. అవియే పురాణములు, శాస్త్రములు. జరుగవలసిన కాలములో మానవుడు ఈ విధముగ నడువవలెనని సమాచారమును తెలుపు నిమిత్తము, వ్రాయబడిన పుస్తకములు కల్పితములతో కూడుకొన్నవి కొన్ని కాగా, ఏమాత్రము కల్పితములు లేనివి కొన్ని గలవు. కల్పితములతో కూడుకొన్నవే పురాణములు. మానవున్ని మంచి మార్గములో నడుపవలెనను పురాణము లలోనున్న ఉద్దేశ్యము మంచిదే. అయినప్పటికీ తెలుపబడిన విషయము కల్పితములతో కూడుకొన్న దానివలన హేతువాదుల విమర్శలకు నిలువలేక పోవుచున్నవి. విమర్శలకు జవాబివ్వగల స్థోమత పురాణములలో లేదు. వాస్తవ జ్ఞానము పురాణములలో లేని దానివలన మానవుని కర్మను తొలగించు స్థోమత వాటియందు లేకుండాపోయినది. అందువలన వాటిని

తెలియుట వలన కాలక్షేపమేగాని కర్మక్షేపములేదని, పూర్వము నుండి వాటికి గుర్తింపుగ ఒక పేరుపెట్టారు, దానినే పురాణ కాలక్షేపమన్నారు. పురాణ కాలక్షేపమను మాటతో వాటి వలన కాలము వృథా అగునని అర్థము. క్రొత్త విషయములను తెలియజేయడములో మానవున్ని మంచి మార్గములో నడుపుటకు ఉద్దేశించిన పురాణముల ప్రయోగము మానవున్ని పూర్తి కర్మవిముక్తున్ని చేయలేక పోయాయి. పురాణములకు పూర్తిగా అతుక్కు పోయిన వారికి ఈ విషయము కొంత బాధ కల్గించునదైనప్పటికీ వారిని మాత్రము పురాణములు ముక్తులజేయలేవు. **పురాణములకు పూర్వము నుండి పుక్కిడిపురాణములని నామము కూడా కలదు.** నిజమైన విషయములు బొడ్డు దగ్గరనుండి వచ్చునని, కల్పితములు, అబద్ధములు నోటిపుక్కిడి నుండి వచ్చునని కొందరి ఉద్దేశ్యము. మేము చిన్నప్పుడు పాఠశాలలో ఉన్నపుడు నిన్నటి దినము ఎందుకు రాలేదని మాష్టారు ఒక పిల్లవానిని అడిగినపుడు, ఆ పిల్లవాడు నిన్నటి దినమున నాకు తలనొప్పిగ ఉండెను, దానికి రాలేదనెను. ఆ మాటవిన్న మాష్టారు "నీవు చెప్పుమాట బొడ్డు దగ్గర నుండి వస్తావుందా లేక పుక్కిడిలో నుండి వస్తావుందా!" అని అడిగెను. ఆ మాటలో అర్థము నీవు చెప్పుమాట నిజమైనదా లేక అబద్ధమా అని అడగడము. దీని ప్రకారమే పుక్కిడి పురాణములనడములో అబద్ధపు పురాణములని అర్థమవుచున్నది.

పురాణములు పుక్కిడినుండి వచ్చునవైతే, బొడ్డుదగ్గరనుండి వచ్చునవి శాస్త్రములని చెప్పవచ్చును. శాస్త్రములనగా శాసనములతో కూడుకొన్నవని చెప్పవచ్చును. **"శాపము"** అన్న పదము నుండి పుట్టినది **"శాసనము"**. శాసనము అనినా, శాపము అనినా జరిగి తీరునదని అర్థము. శాసనములతో కూడుకొన్నది శాస్త్రము. శాస్త్రములోని ప్రతి విషయము సత్యముతో కూడుకొని ఉండును. ఒక్క మారు చెప్పబడిన శాస్త్రవిషయము

ఎప్పటికీ అసత్యము కాదు. ఉదాహరణకు అందరికీ తెలిసిన గణిత శాస్త్రమును తీసుకొందాము. అందులో 5×4=20 అన్నది శాసనము. ఇది ఒక్కమారు చెప్పబడినదైనప్పటికీ చిరకాలము ఉండిపోయినది. ఎప్పుడైనా ఎక్కడయినా జరిగితీరునది శాసనము లేక శాస్త్రము అన్నట్లు, 5×4=20 అను మాట ఎప్పటికీ మారదు. ఈ విధముగా ఉన్నవి శాస్త్రములని తెలుసు కొన్నాము. పురాణములు ఒక రకమైన గ్రంథములు కాగా, శాస్త్రములు మరొక రకమైన గ్రంథములు. ప్రయాణము ఒకటే అయినా తూర్పు పడమర దిశలు వేరైనట్లు, ఉద్దేశ్యము ఒకటే అయినా పురాణములు వేరు, శాస్త్రములు వేరు. తూర్పు, పడమరకున్నంత తేడా పురాణములకు శాస్త్రములకు గలదు. వాటి వ్యత్యాసమును గ్రహించలేక అన్నీ పుస్తకములే కదా అంటే స్త్రీకి, నపుంసకునికి తేడా తెలియనట్లగును. అందువలన ఏ పుస్తకము ఏ కోవకు చెందినదో, శాస్త్రమేదో, పురాణమేదో, వాటికున్న వ్యత్యాసమేమో తెలియ వలసిన ఆవశ్యకత చాలా ముఖ్యము. అలా కాకపోతే కాళ్లమీద పోసుకో వలసిన దుమ్మును నెత్తిమీద, నెత్తిమీద పోసుకోవలసిన నీటిని కాళ్లమీద పోసుకొన్నట్లుండును. కాళ్లకు దుమ్ము అయినప్పటికి తలమీద నీరు పోసు కొంటే శరీరమంత తడిసి శుభ్రపడడమే కాక, కాళ్లకున్న దుమ్ము కూడా నీటిలో కొట్టుకొనిపోయి కాళ్లు కూడా శుభ్రము కాగలవు. అలాకాక కాళ్లమీద నీరుపోసుకొని తలమీద దుమ్ము పోసుకొంటే అంతవరకు శుభ్రముగనున్న శరీరమంత అశుభ్రముగా మారును. ఆ విధముగనే పురాణములు ఏ గ్రాహితములేని వారికి ప్రాథమికముగా తెలుసుకొనుటకని, కొంత గ్రాహితశక్తి గలవారికి శాస్త్రములు అవసరమైనవని తెలియాలి. అలాకాక గ్రాహితమున్న వారు పురాణములు చదివినా, గ్రాహితము లేనివారు శాస్త్రములు చదివినా ఏమాత్రము వారికి రుచింపవు. ఈ

కారణము చేతనే కొందరు పురాణము లను అర్థము చేసుకొన్నట్లు, శాస్త్రములను అర్థము చేసుకోలేక పోవుచున్నారు. మరికొందరు శాస్త్రములను తెలిసి పురాణముల జోలికిపోకున్నారు.

ఇపుడు మనము చూడబోవు భగవద్గీత నూటికి నూరుపాళ్ళు శాస్త్రము కావున పురాణములలోనికి దీనిని కలుపకూడదని ముందే తెలుపుచున్నాము. ఇక్కడ ముఖ్యముగ మేము చెప్పవలసిన విషయము, మీరు వినవలసిన విషయము మరొకటిగలదు. అదేమనగా! అష్ఠాదశ పురాణములని పురాణములు మొత్తము 18 గలవు. అవి వరుసగ 1) బ్రహ్మపురాణము 2) పద్మపురాణము 3) విష్ణుపురాణము 4) శివ పురాణము 5) భాగవతము 6) నారదపురాణము 7) మార్కండేయ పురాణము 8) అగ్నిపురాణము 9) భవిష్యత్‌పురాణము 10) బ్రహ్మకైవర్తన పురాణము 11) లింగపురాణము 12) వరాహపురాణము 13) స్కంధ పురాణము 14) వామనపురాణము 15) కూర్మపురాణము 16) మత్స్య పురాణము 17) గరుడపురాణము 18) బ్రహ్మాండపురాణము.

ఈ పదునెనిమిది పురాణములు పూర్వమునుండి పేరుగాంచి యున్నవి. శాస్త్రములు, పురాణములలో మూడవ భాగము మాత్రము గలవు. పురాణములు 18 కాగా శాస్త్రములు కేవలము 6 మాత్రమే. శాస్త్రములకంటే పురాణములు సంఖ్యలో మూడింతలు పెద్దవైనప్పటికీ విలువలో రాతికి రత్నానికి వున్నంత తేడా పురాణములకు, శాస్త్రములకు గలదు. 18 పురాణములకు లేని విలువ 6 శాస్త్రములకుండుట వలన ఆ విషయము పూర్వము కొందరికి జీర్ణము కానిదయ్యెను. పూర్వము కాలగమనములో పురాణప్రియులు ఎక్కువ, శాస్త్రప్రియులు తక్కువైనపుడు, అదే అదనుగ

పురాణములకు విలువ చేకూర్చుటకు, శాస్త్రములకు విలువ లేకుండా చేయుటకు, పెద్ద కుతంత్రము జరిగినది. శాస్త్రములను లేకుండా చేసి, శాస్త్రముల స్థానములలో మరో ఆరు విధానములను ప్రవేశపెట్టి, అవియే శాస్త్రములని ప్రచారము చేశారు. అలా మొదటి ఆరు శాస్త్రములు శాస్త్రములుగ ప్రచారము కాక, శాస్త్రములుకాని ఆరు శాస్త్రములు ప్రచారమైనవి. అవి వరుసగ *1) శిక్ష 2) వ్యాకరణము 3) చంధము 4) నిరుక్తము 5) జ్యోతిష్యము 6) కల్పము.* ఈ కాలములో ఇవి అందరికి తెలియకున్నా వేదపరిచయమున్న వారికి, పురాణములలో పూర్తి మునిగిన వారికి బాగా తెలియును. శాస్త్రముల పేరుతగిలించుకొన్న వీటిలో ఉదాహరణగ ఒకదానిని వివరించుకొని చూస్తాము.

1) శిక్ష :- ఇందు వేద శబ్దముల యొక్క అక్షరముల స్థాన జ్ఞానములను, ఉదాత్త, అనుదాత్త, స్వరిత స్వరముల జ్ఞానమును చెప్పబడి ఉన్నది. ఉదాత్తమనగ ఉచ్ఛము, అనుదాత్తమనగ నీచము, స్వరితమనగ సమానము అని తెలియవలెను. ఈ శిక్షా శాస్త్రములను వ్యాస శిక్ష, భరద్వాజ శిక్ష, నారదశిక్ష అని మూడు విధములుగ చెప్పుచున్నారు. ఇది ఒకటవ శాస్త్రమైన శిక్షలో ఉన్న పద్ధతి. వేదశబ్దములు ఇలా పలుకవలెనని ఒకచోట గట్టిగ, ఒకచోట చిన్నగ పలుకుటకు చెప్పిన పద్ధతిని శాస్త్రమన్నారు. అదియు ఒక శాసనరూపము గాక ఇది నారదుని పద్ధతని, ఇది వ్యాసుని పద్ధతని, ఇది భరద్వాజ పద్ధతని తెలిపినారు. దానిని బట్టి వ్యాసుడు పల్కినట్లు భరద్వాజుడు పల్కలేదని, భరద్వాజుడు పల్కినట్లు నారదుడు పల్కలేదని తెలియుచున్నది. **"శాస్త్రము ఒకే పద్ధతి కల్గి ఎప్పటికీ మారదను"** సూత్రమునకు శిక్షాశాస్త్రము విలువలేకుండా చేసినది. మధ్యలో కల్పించబడిన ఇటువంటి శాస్త్రములను వదలి నిజమైన శాస్త్రములేవో తెలుసుకొందాము.

పురాణములకంటే శాస్త్రములు ఎంతో ముందుపుట్టినవి. అవి వరుసగ ఈ విధముగ గలవు **1) గణిత శాస్త్రము 2) ఖగోళ శాస్త్రము 3) రసాయనిక శాస్త్రము 4) భౌతిక శాస్త్రము 5) జ్యోతిష్య శాస్త్రము 6) యోగ శాస్త్రము.** ఈ ఆరు శాస్త్రములు మినహా ఏ శాస్త్రములు లేవు. ఇక్కడ కొందరొక ప్రశ్న అడుగవచ్చును. అదేమనగా! ఈ ఆరు శాస్త్రముల కంటే నేడు బాగా ప్రచారములో ఉన్నది వాస్తుశాస్త్రము. ఇల్లు కట్టించుకొను వారంతా వాస్తుశాస్త్రము ప్రకారము కట్టించుకొనుచున్నారు. అది మీ లిస్టులో లేదే? అని అడుగవచ్చును. దానికి మాజవాబు ఏమనగా! మేము చెప్పిన ఆరు శాస్త్రములు తెలిసినవారు చాలా తక్కువగా ఉన్నారు కాని, వాస్తు శాస్త్రజ్ఞులు మాత్రము ఎక్కడ చూచినా తయారైనారు. ఇక దీని విషయము గురించి చెప్పాలంటే ఇప్పుడున్న వాస్తుశాస్త్రమనేది అసలు కల్ల. వాస్తు ప్రకారము ఇల్లు కట్టుకోవాలనడము మరీ విచిత్రమైన మాట. వాస్తు ప్రకారము లేని ఇంటిలో కష్టాలు,నష్టాలు వస్తాయనడము యోగ శాస్త్రమునకే విరుద్ధమైన మాట. మనిషికి లభ్యమగు ఇల్లు వాడు పుట్టినపుడే ప్రారబ్ధములో నిర్ణయించబడి వుండును. మధ్యలో ఎవరూ నిర్ణయించలేరు. ఒకరికి ఎటువంటి ఇల్లు జీవితములో దొరుకునను విషయము జ్యోతిష్యములో ఉండును. అంత తప్ప ఇంటిని గురించి ప్రత్యేకమైన శాస్త్రములేదని గుర్తించవలెను.

శాస్త్రములు ఆరు, పురాణములు పదునెనిమిది సంఖ్య ఎప్పటికీ మారునది కాదు. ఆరు శాస్త్రములలోని గణితశాస్త్రముతో జ్యోతిష్యశాస్త్రము ముడిబడియున్నది. అందువలన గణితములేని జ్యోతిష్యముండదు. అలాగే జ్యోతిష్యశాస్త్రముతో ఖగోళశాస్త్రము ముడిబడియున్నది. అట్లే ఖగోళ

శాస్త్రముతో రసాయనిక శాస్త్రము, రసాయనికశాస్త్రముతో భౌతికశాస్త్రము, భౌతికశాస్త్రముతో యోగశాస్త్రము అనుసంధానమై ఉన్నవి. భౌతికమనగా శరీరమునకు సంబంధించినది. మానవుడు శరీరము ధరించివున్నాడు. శరీరములో ఎన్నో భాగములతో నివాసము చేయు జీవాత్మ, పరమాత్మలోనికి ఐక్యము కావడానికి యోగశాస్త్రమును తెలిసి తీరాలి. గణితము, జ్యోతిష్యము, ఖగోళము, రసాయనికము, భౌతికము అను ఐదుశాస్త్రములు మానవుని మనుగడలో ప్రపంచసంబంధముగా ఉపయోగపడుచున్నవి. ఆరవ శాస్త్రమైన యోగశాస్త్రము మాత్రము మానవునికి ప్రపంచసంబంధముగాకాక పరమాత్మ సంబంధముగా ఉపయోగపడుచున్నది. మానవుడు ప్రపంచములో బ్రతుకు టకు ఐదుశాస్త్రములు కావలసియుండగా, ప్రపంచమును వీడి పరమాత్మ లోనికి ఐక్యము కావడానికి, ఆరవశాస్త్రమైన యోగశాస్త్రము తప్పనిసరిగా అవసరము. మానవునికి తప్పనిసరిగా అవసరమైన యోగశాస్త్రము అనునది ఏది? ఎక్కడ గలదని కొందరడుగవచ్చును. అందరికి అవసరమైన యోగ శాస్త్రమును గురించి, దానివిలువ గురించి ముందు తెలుసుకోవడము కూడా ముఖ్యమే.

మానవునికి అతిముఖ్యమైన శాస్త్రము యోగశాస్త్రము. యోగ శాస్త్రములో మానవుని కర్మను రూపుమాపు విధానము గలదు. కర్మనిర్మూలనా సూత్రములను మానవుడు బోధించలేడు, కావున స్వయముగా పరమాత్మయే ఈ శాస్త్రమును భగవంతుని రూపముతో బోధించాడు. భగవంతుడు బోధించిన యోగశాస్త్రము మూడు భాగములుగ ఉన్నది. భూమి మీద కొన్ని దేశములలో యోగశాస్త్రములోని ఒక భాగమును భగవంతుడు ఎక్కువగ బోధించాడు. ఏ దేశములో, ఏ భాగము అవసరమో, ఏ భాగమును

అక్కడి ప్రజలు అర్థము చేసుకోగలరో, ఆ భాగమునే ఎక్కువగా బోధించాడు. భారతదేశములో మాత్రము యోగశాస్త్రములోని మూడు భాగములను బోధించాడు. ఇక్కడ మూడు భాగములలోని ఏ భాగమును అనుసరించినా మోక్షము పొందు అవకాశము గలదు. భారతదేశము ఇందూదేశము, అనగా జ్ఞానముకల్గిన దేశము. జ్ఞానమును అవగాహన చేసుకొను స్థోమత ఇందువులలో గలదు, కావున యోగశాస్త్రము యొక్క మూడుభాగములను సంపూర్ణముగా బోధించారు. యోగశాస్త్రములోని మూడు భాగములు వరుసగ **1) జ్ఞానయోగము లేక బ్రహ్మయోగము. 2) రాజయోగము లేక కర్మయోగము. 3) భక్తియోగము లేక విశ్వాసయోగము అనునవి గలవు.** మూడు యోగభాగములు మూర్తీభవించిన యోగశాస్త్రము భారతదేశములోనే బయల్పడడము మన అదృష్టమేనని చెప్పవచ్చును. మూడు యోగ భాగము లలో స్వయముగ పరమాత్మ అంశయైన భగవంతుని చేత చెప్పబడిన యోగశాస్త్రమే **భగవద్గీతా గ్రంథము.**

స్వచ్ఛమైన యోగశాస్త్రమైన "భగవద్గీత" గ్రంథములోనే మిగతా దేశములలో గల ఇతర మత గ్రంథరూపములో చెప్పబడిన సారాంశము కూడా గలదు. కావున భగవద్గీతను ఏ మతస్థుడు, ఏ దేశస్థుడు ఖండించలేడు. వారి వారి మతములలోని సారాంశము భగవద్గీతలో ఒక భాగమైవుండడమే దీని ప్రత్యేకత. **ఎంతో గొప్ప యోగశాస్త్రమైన భగవద్గీతలో కూడా కొందరు రచయితలు చెప్పిన భావములచేత దాని గొప్పతనమునకు ముసుగుపడు ప్రమాదమేర్పడినది.** గీతకు భాష్యమును చెప్పిన వారికి భగవద్గీతలోని మూడు భాగములు తెలియక పోవడము, వారిలో పురాణముల భావములు ఇమిడివుండడము మరియు భగవద్గీత ఒక శాస్త్రమను విషయము కూడా

వారికి తెలియక పోవడము, మొదలగు కారణముల చేత గీతయొక్క విలువ భారతదేశములోనే తెలియకుండా పోయినది. అందువలన ఇతర మతస్థులు కూడా గీతను గురించి హేళనగా మాట్లాడు అవకాశము గలదు. కొందరు ఇందువులే గీతను చిన్నచూపు చూచుచున్నారు. ఇందూమతమునకు మూలగ్రంథము భగవద్గీతయని తెలియనివారు చాలామంది ఇందూ మతమును వదలి ఖురాన్, బైబిలు మొదలగు మూలగ్రంథములున్న ఇతర మతములలోనికి పోవుచున్నారు. అన్ని మతముల సూత్రములు భగవద్గీతలో భాగమైవుండగ, ఇందూమతమునే వదలి ఇతర మతములలోనికి పోవడము నకు కారణము, భగవద్గీత యొక్క సారాంశముగాని, దాని విలువగాని ఎవరికీ తెలియక పోవడమేనని తెలియుచున్నది. ఎంతో మంది భగవద్గీతను అనేక భాషలలో అనువదించివుండగ, **ఇందూమతములో ఇప్పటి వరకు దాదాపు మూడువందల మంది స్వామిజీలు గీతకు భాష్యము వ్రాసివుండగా, గీత బోధకులమని కంకణము కట్టుకొనివుండువారు అనేకులుండగ, ఈ మతమునే వదలిపోవు పరిస్థితి ఎందుకు ఏర్పడినదో అందరు ఆలోచింప తగిన విషయము.** ఇప్పటికి పల్లెల ప్రాంతములలో గీత అంటే ఏమిటో తెలియనివారు 90 శాతముగలరు. వీటన్నిటికీ కారణము గీత ఇప్పటి వరకు సరైన విధానములో శాస్త్రబద్ధముగ బోధింపబడకపోవడమేనని చెప్పవచ్చును. శాస్త్రమును శాస్త్రముగ కాక పురాణమువలె బోధించడము వలనను, ఎన్నో పురాణవిషయములు గీతలో కలపడము వలనను, ముఖ్యముగ ముక్తి కొరకు భగవద్గీత అని తెల్పక, భుక్తి మరియు జీవనసరళి కొరకని గీతామహత్యమును చేర్చడము వలన, యోగశాస్త్రమైన గీత దాని విలువను కోల్పోయినదని తెల్పుచున్నాము. భగవద్గీత ధర్మయుక్త మైనది కాగా అధర్మయుక్తమై పోయినట్లు కన్పిస్తున్నదని తెల్పుచున్నాము.

భగవంతుడు తెల్పిన స్వచ్ఛమైన, శాసనబద్ధమైన, యోగశాస్త్రమైన భగవద్గీత ఇటువంటి సమయములో పూర్తి అవసరము. ఏ మతస్థులు, ఏ దేశస్థులు విమర్శించలేనిది, ఇది మా మతమునకు సంబంధించినదేనని ఇతరులు కూడా చెప్పుకొనునట్లు, అర్థభావములతో కూడుకొన్న భగవద్గీత మనకు కావలెను. హేతువాదుల, నాస్తికవాదుల సంశయములను తీర్చి వారిని కూడ ఆస్తికులకంటే గొప్పగా దేవుని విశ్వసించునట్లు చేయు భగవద్గీత ఎంతో అవసరము. అటువంటి భగవద్గీతను గుర్తించాలంటే ముందు దాని వివరము, పరిచయము కొంతయిన తెలియాలి. గీతను గురించి ముందు తెలియవలసిన వివరమే ఈ **"గీతా పరిచయము".** భగవద్గీత అంటే ఏమిటో తెలియాలంటే తప్పనిసరిగ గీతాపరిచయము చదవాలి. గీతాపరిచయమును చదివిన తర్వాత గీతను సులభముగ అవగాహన చేసుకోవచ్చును.

ఇంతవరకు శాస్త్రములను, పురాణములను విడదీసిచెప్పిన మేము శాస్త్రబద్ధముగ భగవద్గీతను వ్రాయడము జరిగినది. అదియే **"త్రైతసిద్ధాంత భగవద్గీత".** త్రైతసిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మికవిద్యలో ఒక పెద్దమలుపు లాంటిది. దీనిలో ఎన్నో కల్పిత శ్లోకములను నిర్దాక్షిణ్యముగా తీసివేయడము ఒక ముఖ్యవిషయమైతే, గీత 17 అధ్యాయములేనని, ఒక అధ్యాయమును తీసివేయడము మరియొక సంచలన విషయము. త్రైత సిద్ధాంత భగవద్గీతలో దాదాపు 50 శ్లోకములకు భావమే మార్చి వ్రాయడము ఒక విప్లవములాంటిది. గీతలోని పురాణ విషయములను ఖండించి స్వచ్ఛముగా గీతను శాస్త్రముగా తీర్చిదిద్దడమైనది. ఎన్నో మలుపులు తిరిగిన **"త్రైతసిద్ధాంత భగవద్గీత"** ను చదువుటకు ముందు గీతా పరిచయమును చదివితే గీత సులభముగ అర్థము

కాగలదు. గీతలో ఇప్పటివరకు ఏమున్నదో, ఏముండవలయునో తెలియుటకు, గీతయొక్క పేరులో గల అర్థమును మొదట వివరించుకొనుచు, గీతా పరిచయమును మొదలు పెట్టెదము.

"గీత" అంటే ఎందరో పెద్దలు ఎన్నో అర్థములు చెప్పివున్నారు. కాని మనందరికీ సులభముగా తెలిసిన పద్ధతిలో "గీత" అంటే "హద్దు" అని తెలుసు. రామాయణములో ఒకనాడు లక్ష్మణుడు కూడా ఈ గీతను దాటవద్దని ఒక హద్దును ఏర్పరచి అడవిలోనికి పోయాడని అందరికీ తెలుసు. అలాగే ఈ గీతలో ఉంటే జీవత్వమునకు అర్థముందని, ఈ గీత దాటితే మానవత్వమునకే అర్థములేదని భగవంతుడు ఏర్పరచిన హద్దునే "భగవద్గీత" అంటున్నాము. లక్ష్మణుడు ఆనాడు పుల్లతో భూమి మీద గీత గీచి దీని లోపలుంటే రక్షణ ఉంటుందని, ప్రమాదము వుండదని, దీనిని దాటకూడదని సీతకు చెప్పాడని చరిత్రలో ఉన్నది. అలాగే భగవంతునిగ ఉద్భవించిన పరమాత్మ, మాటలతో జీవత్వమునకు హద్దు ఏర్పరచి ఈ హద్దు మీరితే మానవత్వమునకు అర్థమే లేకుండ పోవునని, ఈ హద్దులో ఉన్నంతవరకు జీవత్వమునకు అర్థముంటుందని, ఈ గీతలోపలుండు వానికి దైవత్వము ప్రాప్తించునని తెలుపుచు క్రమపద్ధతిగ గీచిన గీతయే **'భగవద్గీత'.**

గీత అంటే హద్దు అనియు, రేఖ అనియు, గీయబడిన గీత అనియు మేము చెప్పితే అర్థము చేసుకోలేని అప్రబుద్ధులు కొందరు " అర్థము ఏ నిఘంటువులోనిది? మీకు ఎవరు చెప్పారు? మాలాంటి విజ్ఞులు నవ్వి పోతారను ధ్యాసకూడా లేకుండా చెప్పారే!" అని హేళనగా మాకు ఉత్తరములు కూడా వ్రాశారు. అటువంటి వారందరికీ చెప్పు జవాబేమనగా! ఇతరులు ఇంతకుముందు చెప్పిన విషయమును, ఇతరులు ఇంతకుముందు వ్రాసిన


విషయమును మేము చెప్పడముగానీ, వ్రాయడముగానీ ఎప్పటికీ ఉండదు. అందువలన మా రచనలలోని గ్రంథములలో అన్ని క్రొత్త విషయములుగానే కనిపిస్తూయుంటాయి. కృష్ణుడు గీతను చెప్పాడు, అది అంతకు ముందు ఎవరూ చెప్పినదికాదు, వ్రాసినదికాదు. ఏసుప్రభువు తన జీవితములో కొన్ని మాటలు చెప్పాడు, అవి ఆయనకంటే ముందు ఎవరూ చెప్పలేదు. కృష్ణుడుకాని, ఏసుప్రభువుకాని ఎలాగ ఎవరిని అనుసరించి చెప్పలేదో, అలాగే మేము ఎవరినీ అనుసరించి చెప్పలేదు. మాచే వ్రాయబడిన వ్రాతలన్నీ ప్రత్యేకతను కల్గియున్నవేనని అందరూ గ్రహించవచ్చును. అదే పద్ధతి ప్రకారము 'గీత' అంటే ఇంకా ప్రత్యేకముగా ఏమి చెప్పుచున్నామనగా!

గీత అనగా గీయబడినది. ఎవరు గీచారు? అని ప్రశ్నించుకుంటే, దేవుని చేత గీయబడినదని జవాబు తెలియుచున్నది. దేవుడు కనిపించేవాడు కాదు, ఆయన ఎట్లు గీచాడు? అని ప్రశ్నరావచ్చును. దానికి జవాబు ఏమనగా! శరీరములోని జీవుడు కూడా కనిపించడములేదు. అయినప్పటికీ మన శరీరములో కనిపించని మనము (జీవులము) శరీరమునకున్న హస్తము ద్వార గీతలు గీయుచున్నాము కదా! అలాగే కనిపించని దేవుడు ప్రకృతి అను తన శరీరముతో గీత గీచాడు, అని నీవు ఎందుకు అనుకోకూడదు? ఇపుడు మరియొక ప్రశ్న రాగలదు. జీవుడు కనిపించలేదు, దేవుడు కూడా కనిపించలేదు. అయినను కనిపించే శరీరముతో గీచిన గీత కనిపిస్తుంది కదా! అలాగే కనిపించే ప్రకృతితో గీచిన గీత కనిపించాలి కదా! అలా ఎక్కడా కనిపించలేదే? అని ప్రశ్నించవచ్చును. తెలివైన వారికి మరొక విధముగ యోచనవచ్చి, కృష్ణుడు కూడా మనలాంటి శరీరమున్న మనిషే, అతని శరీరము ద్వార వచ్చిన గీత పుస్తకరూపములో ఉన్నది. దేవుడు

మనలాంటి మనిషి కాకున్నా ప్రకృతి అను అతని శరీరము ద్వార వచ్చిన గీత ఏ రూపములోను కనిపించలేదే? అని ప్రశ్నించవచ్చును. ఈ ప్రశ్నకు జవాబేమిటో, ఏ విధముగ అర్థము చేసుకోవాలో క్రింద చూస్తాము.

శ్రీకృష్ణునిచే గీయబడిన భగవద్గీత అను పుస్తకము కొందరి వద్ద ఉండవచ్చును, కొందరి వద్ద లేకుండపోవచ్చును. దేవునిచే గీయబడిన గీత ప్రతి ఒక్కరివద్ద గలదు. మానవులవద్దేకాక, సమస్త జీవరాసులవద్ద కూడా కలదు. దేవుడు గీచిన గీత లేక హద్దు జీవుడైన నిన్ను వదలి లేదు. ఆ గీత ఎప్పటికీ నిన్ను అంటిపెట్టుకొని ఉన్నది. దేవుడు గీచిన హద్దు ఏదో తర్వాత పేజీ పటములో చూడుము.

భూమి మీద ఎన్నో దేశాలు కలవు. ప్రతి దేశమునకు ఆ దేశము యొక్క సరిహద్దు రేఖ ఉండును. సరిహద్దు రేఖ లోపలయుండునది ఫలానా దేశమనియో, ఫలానా రాజ్యమనియో చెప్పుచుందుము. ఈ పద్ధతి ప్రకారము భారతదేశమునకు చుట్టూ ఒక హద్దు కలదు. అలాగే ప్రపంచములో ఎన్నో జీవరాసులు కలవు. ఒక్కొక్క జీవరాసి శరీరము ఒక్కొక్క విస్తీర్ణము కల్గియున్నది. ఈ పద్ధతి ప్రకారము మానవుని శరీరము కూడ ఒక విస్తీర్ణము కల్గియున్నది. దేశమునకు హద్దు ఉన్నట్లు, మానవ శరీరమునకు కూడా హద్దు ఉన్నది. దేశము యొక్క సరిహద్దు లోపల ఆ దేశము యొక్క చట్ట రాజ్యాంగముండును. అలాగే శరీరము యొక్క గీత లోపల ఆ శరీరము యొక్క నిబంధన రాజ్యాంగముండును. దేశము యొక్క చట్ట రాజ్యాంగము ఆ దేశము యొక్క పరిధి అను హద్దులోపలనే ఉండును. అలాగే శరీరము యొక్క **నిబంధన రాజ్యాంగము,** ఆ శరీరము యొక్క 'పరిధి' అనబడు హద్దులోనే ఉండును. దేశమునకు ఒక రాజు ఉన్నట్లు, శరీరమునకు



దేవుని గీత

1. ఇది దేవునిచే గీయబడిన గీత,
   ఈ గీతదాటి ఏ ధర్మము లేదు.
2. ఈ గీతలోనే భగవంతుడు చెప్పిన
   శ్లోకములన్నియూ ఇమిడి ఉన్నవి.
3. ఈ గీతకంటే బయట ఎవ్వరూ,
   భగవద్గీతలోని ఒక్క శ్లోకమును
   కూడా చూపలేరు.
4. శ్రీ భగవద్గీతయే ఈ గీత,
   ఈ గీతయే శ్రీ భగవద్గీత.
5. దేవుడు సృష్టించినదే శరీరహద్దు,
   భగవంతుడు చెప్పినదే భగవద్గీత.

జీవుడు అను ఒక రాజు కలడు. దేశములోని రాజుకు కొంత పరివారమున్నట్లు, శరీరములోని జీవుడను రాజుకు కూడా 25 మంది పరివారము కలరు. దేశములోని రాజు ఒక చోట కూర్చొని తన పరివారము

చేత రాజ్యపరిపాలన చేస్తున్నట్లు, శరీరములోని జీవుడు ఒక చోట కదలక వుండి తన పరివారము చేత శరీర పరిపాలన చేస్తున్నాడు. **దేశ పరిధిలోని రాజ్యాంగమును తెలుపునది చట్టము. అలాగే శరీర పరిధిలోని యంత్రాంగమును తెలుపునది నిబంధన లేక ధర్మము.** చట్టము దేశపరిధిలో ఉన్నట్లు, **ధర్మము దేహము యొక్క పరిధిలో ఉన్నది.** చట్టములో న్యాయము, అన్యాయము ఉన్నట్లు, ధర్మములో పుణ్యము, పాపములు కలవు. దేశములోని చట్టము, న్యాయాన్యాయములను నిర్ణయించినట్లు, శరీరములోని ధర్మము పుణ్యపాపములను నిర్ణయించుచున్నది.

సరిహద్దును పరిశీలిస్తే అది ఏ దేశమైనది, అందులోని చట్టము ఏమిటి అన్నది తెలియును. అట్లే శరీరహద్దును పరిశీలిస్తే అది ఏ దేహమైనది, దానిలోని ధర్మమేమిటన్నది తెలియును. చట్టమేమిటన్నది దేశ హద్దును చూస్తే తెలియునట్లు, ధర్మమేమిటన్నది దేహ హద్దును చూస్తే తెలియును. నీ శరీరములోపలి ధర్మములేమిటో తెలియాలంటే శరీర గీతలోపలే తెలియాలి. దేహము లోపల గల స్థూల, సూక్ష్మ వివరములను తెలుపునదే గీత, అదియే భగవద్గీత. **భగవద్గీతలోని ప్రతి శ్లోకము శరీర పరిధిలోని ధర్మములనే తెలియజేశాయి తప్ప ఏ శ్లోకము శరీరపరిధి దాటి చెప్పలేదు.** శరీరపరిధియే ధర్మములకు నిలయమైనది, కావున పరిధి లోపలనే చెప్పబడిన దానిని 'గీత' అన్నారు. దేవుడు భగవంతుని రూపములో చెప్పినది కావున దీనిని భగవద్గీత అన్నారు.

విచక్షణా దృష్టితో చూస్తే నీ గీతలోపల ఉండునదే భగవద్గీతయను గీతలో ఉన్నది. దేవుడు మానవుని ఊహకు ఎన్నో సిద్ధాంతములను అందించినట్లు "గీత" అను పదమును కూడా అందించాడు. గీత అంటే

రేఖ అనియు, హద్దు అనియు, గీయబడిన గీత అనియూ వ్రాయించాడు. అలా వ్రాయించుట వలన ఎప్పటికైనా మానవుని బుద్ధికి సంశయమొచ్చి ఇది ఏ గీత? ఏ హద్దు? అని ప్రశ్నించుకొని జవాబుకొరకు ఎదురుచూస్తాడని దేవుని ఉద్దేశ్యము. అలా చూచువానికి గీతలోని ధర్మములన్ని అర్థము కాగలవని ఆయన భావము. ఎంతో మనమంచి కోరి దేవుడు గీతను గీతగానే మనకు పరిచయము చేస్తే, దానిని తెలుసుకొందామను యోచన కొందరి బుద్ధికి రాక, ఏ నిఘంటువులోనిది ఈ అర్థము? అని అడిగితే, వారు రాక్షస జాతివారో, దేవతల జాతివారో, వారినేమనాలో మీరే యోచించండి! నిఘంటువులలో (డిక్షనరీలలో) ప్రపంచ అర్థాలుండవచ్చును. కాని పరమాత్మ భావములుండవు. అట్లుంటే దేవుడు భూమి మీదకు వచ్చి తన జ్ఞానము ఇది అని చెప్పవలసిన పనిలేదు. ధర్మాలు అధర్మాలుగా మారినపుడే దేవుడు తన జ్ఞానమును తెలియజేస్తానన్నాడు. దేవుడు భగవంతునిగ భూమి మీదకు వచ్చినపుడు అధర్మవరులకు ధర్మములు రుచించవు. అందువలన శ్రీకృష్ణజన్మలోనూ, ఏసుప్రభువు జన్మలోనూ ఆయన మాటను ధిక్కరించినవారు, ఆయనకు ఇబ్బందులు కలుగజేసినవారు ఎందరో కలరు. ఆనాడే ధిక్కరించిన వారున్నపుడు, ఈనాడు మాలాంటి వారిని తప్పుపట్టువారు ఎందరో ఉండవచ్చును. అటువంటి వారిని దృష్ఠిలో పెట్టుకోకుండా, దైవజ్ఞానము మీద శ్రద్ధకలవారికి వాస్తవ జ్ఞానము అందివ్వాలను ఉద్ధేశ్యముతో, **“గీత” అనగా దేవునిచేత గీయబడిన గీత** అని అర్థము చెప్పుచున్నాము.

ధర్మములను మాటలతో భగవంతుడు గీచిన గీతను మీకు అందించాలనుకొన్నాము. కాని ముఖ్యగమనిక ఏమంటే ఆరోగ్యవంతునికి కాక

రోగమున్న వారికే వైద్యుడు అవసరమన్నట్లు, ఇంతవరకు ఆత్మవాదులకే కాక ఆస్తికులకు, నాస్తికులకు, హేతువాదులకు కూడా మా బోధలు ఎక్కువ ఉపయోగపడినాయి. కొందరు ఆస్తికుల నుండి కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ, హేతువాదులు, ఆస్తికులు, నాస్తికులు మా బోధల వలన నిజమైన ఆత్మవాదులుగా మారడము మాకు ఉత్సాహము నిచ్చాయి. అందువలన హేతువాదులకు, నాస్తికులకు, ఆస్తికులకు కూడా అర్థమగునట్లు, వారు కూడా దైవత్వమును తెలుసుకొనునట్లు, భగవద్గీత అందరికీ జవాబై నిలుచునట్లు వ్రాయపూనినామ. మేము వ్రాయు భగవద్గీతయందు ఎన్నో క్రొత్త అద్భుత ఆశ్చర్యకర విషయములు బయటపడగలవని ముందే తెలుపు చున్నాము.

ఎన్నో ప్రశంసలు, మరెన్నో విమర్శలు చవిచూచిన మేము అన్నిటినీ యోచించి, సత్ విమర్శలన్నిటికి తట్టుకొనునట్లు, సత్యమునే ప్రకటించడము మంచిదని మాలోని చిత్తము నిర్ణయించడము మాకు సంతోషము. గీతలో శ్రీకృష్ణుడు కూడా ఒక మాట చెప్పాడు. మానవునికి కావలసిన సుఖముల కోసమే వేదార్థములున్నవని, కష్టములు కడతేరి సుఖములు ప్రాప్తించుటకు వేదములిలా చెప్పుచున్నవని, ఎన్నో విధముల ఉపన్యాసములను కొందరు వేదవాదులు తేనెవలె తియ్యగా ఉండునట్లు బోధించుచున్నారని, ఆ మాటలు విన్నవారు వారి సుఖముల కోసమే దైవ ప్రార్థనాక్రియలు చేయుచున్నారని, శ్రీకృష్ణుడు చెప్పినట్లు అలాంటి తియ్యటి మాటలు మా బోధలలో లేని కారణమున కొందరికి రుచించడము లేదు. "సుఖములందాసక్తి కలిగినవారు వారి సుఖములకోసమే పూజలు కూడా చేయుదురు కాని వారికి ఆత్మజ్ఞానము పట్టుబడదు" అని శ్రీకృష్ణుడు అన్నాడు. ఆ విధముగనే నేటి ప్రజలు

చాలామంది అదే మార్గములో ఉన్నారు. అంతేకాక బోధించు బోధకులు కూడా భగవద్గీత శ్లోకములను మంత్రములవలె జపించుచున్నారు. కాని వాటిలోని ఉన్నత భావమును గ్రహించలేకపోయారు.

మా బోధలు ప్రపంచ విషయములకు ఏమాత్రము ఉపయోగపడవు. కావున నేటి ఆశల వాతావరణములో మా బోధలకు ఆదరణ చాలా తక్కువని కూడా మాకు తెలుసు. అయినప్పటికీ సత్యమునే తెల్పి మానవులను శాశ్వతమైన మోక్షప్రాప్తిని ఆశించునట్లు చేయాలని మా ఆకాంక్ష. మా బోధల వలన అందరు కాక వేయింటికొకడు మోక్షాసక్తుడైన మా కృషికి ఫలితము చేకూరినట్లే, మా ఉద్దేశ్యము నెరవేరినట్లే.

గీత అంటే ఒక రేఖ అనియు, మానవాళికి ఒక హద్దును చూపున దనియు, మానవాళికందరికీ పనికివచ్చునదేననియు చెప్పారు. కాని ఫలానామతము వారికని పేరుపెట్టి చెప్పలేదు. అందువలన గీత విశ్వ మానవులందరి నిమిత్తము శాసన రూపముగనున్న శాస్త్రమని తెలియవలెను. అందులో తెలిపిన విషయములు మానవ జాతికంతటికి ఉపకరించునప్పటికీ, గీత కేవలము హిందువులకేనని మిగతా మతముల వారనుకోవడము శోచనీయము. బహుశా చెప్పిన వానిని బట్టి అతను ఆ దినము ఏ మతము వాడో, ఆ మత సంబంధమైనదేనని కొందరనుకొని, గీతను ఒక్క హిందూ మతమునకే పరిమితము చేసియుండవచ్చును. భగవద్గీత ప్రకటితమైన ఐదువేల నూటాయాభై సంవత్సరముల క్రితము,ఏ ఇతర మతములేదని ముఖ్యముగ గమనించినట్లయితే, గీత ఇప్పుడున్న అన్ని మతముల మానవుల కని సులభముగా తెలియగలదు. అందులోని విషయములు జన్మించిన జీవునికని ఉండుట వలన, అన్ని మతముల వారు జన్మించిన జీవులే

అయినందువలన, ఆ విషయములు సమస్త మానవాళికి సంబంధించి నవని తెలియుచున్నది. ఇంకనూ పరికించి చూచినట్లయితే అందులో స్త్రీ, పురుష భేదములు లేక కేవలము ఆత్మ పరముగ చెప్పబడియున్నదని తెలియుచున్నది. అటువంటప్పుడు ఒక కులమని, ఒక మతమనియేకాక, స్త్రీ పురుషుల భేదము కూడా లేకుండా గీతను తెలుసుకొనవచ్చునని తెలియుచున్నది. బైబిలు క్రైస్తవులకన్నట్లు, ఖురాన్ మహ్మదీయులకన్నట్లు, భగవద్గీత హిందువులకేనని చాలామంది భావిస్తున్నారు. బైబిలులో క్రైస్తవులపేరు, ఖురాన్‌యందు ఇస్లామ్ పేరుండుట వలన ఆయా గ్రంథములను ఆయా మత గ్రంథములనుటలో అర్థము కలదు. కానీ భగవద్గీతయందు ఏ మతము పేరు లేదు, చెప్పినవాడు ప్రవక్తగాదు, అటువంటపుడు అది ఒక మత గ్రంథమనుటలో అర్థమే లేదు.

భగవద్గీతను అర్థము చేసుకొంటే మానవ జాతికంతటికి అధిపతియైన దేవుడున్నాడని తెలియగలదు. అందువలన అందరికి అధిపతియైన దేవున్ని గూర్చి తెలుసుకొను నిమిత్తము భగవద్గీతను చదువవలెనని కోరుచున్నాము. బహుశా కొందరు భగవద్గీతను ఇప్పటికే చదివివుండవచ్చును. అందులో యోచించు వారికి సంశయములు ఉండవచ్చును. సంశయములు తీరక గీతకు దూరముగ, నాస్తికులుగ కొందరు మారివుండవచ్చును. అలాంటి వారినందరిని దృష్టిలో పెట్టుకొని వారియందు ఉద్భవించిన ప్రశ్నలను సేకరించి ఆ ప్రశ్నలకు సరియైన జవాబు నొసగు భగవద్గీతను మేము వ్రాయడము జరిగినది. చదువరులైన మీరు మా వ్రాతలలోని ఏ విషయమును గ్రుడ్డిగా నమ్మక యోచించి నిర్ణయించుకోండి. మేము చెప్పు విషయములు కొన్ని మీరింతవరకు విననివిగ ఉండవచ్చును. పూర్వము ఎవరూ ఈ

శైలిలో చెప్పక వేరుగ చెప్పివుండవచ్చును. అయినప్పటికీ వాస్తవికతను అర్థము చేసుకోగలరను భావముతోనే వ్రాయుచున్నాము.

భగవద్గీతను శ్రీకృష్ణుడు యుద్ధరంగమున బోధించాడని అందరికి తెలియును. భగవద్గీతను శ్రీకృష్ణుడు అర్జునునితో **"ఇది రహస్యమైన జ్ఞానము, నీకు మాత్రమే బోధిస్తున్నాను"** అని అన్నాడు. అలాంటపుడు అర్జునుని కొక్కనికే తెలిపిన విషయమును సంజయుడెలా వినగలిగాడు? అన్నది ప్రశ్న. ఒకవేళ దూరదృష్టి, దూరశ్రవణము సంజయుడు కలిగివుండవచ్చును. ఆ విషయము శ్రీకృష్ణునికి తెలియకుండానే సంజయుడు యుద్ధరంగములోని ప్రతి విషయమును ధృతరాష్ట్రునికి తెలియజేయుచున్నాడనుకొందాము. విశ్వరూప సందర్శన సమయమున **"ప్రకృతి కన్నులతో నా విశ్వరూపమును చూడలేవు, నాయొక్క విశ్వరూపము జ్ఞాననేత్రులకు మాత్రము అగుపడ గలదు. దేవతలు కూడా ఇంతవరకు చూడని నా విశ్వరూపమును నీకు మాత్రము చూపగలను. విశ్వరూపమును చూచుటకు జ్ఞాననేత్రము నిచ్చు చున్నాను"** అని శ్రీకృష్ణుడు చెప్పి ప్రత్యేకమైన జ్ఞానదృష్టినిచ్చి అర్జునునికి మాత్రము చూపినపుడు, సంజయుడు ఏ దృష్టితో విశ్వరూపమును చూచి ధృతరాష్ట్రునికి తెలియబరిచాడు? అన్నది ప్రశ్నే. అర్జునునితో పాటు సంజయుడు కూడా విశ్వరూపము చూడగలిగినపుడు, ఎవరూ చూడని దానిని నీకు మాత్రము చూపుచున్నానని శ్రీకృష్ణుడెందుకన్నాడు? ఇలా ఆదిలోనే భగవద్గీత ప్రశ్నలమయమైనది. ప్రశ్నల రూపములో యోచించు వారికి సత్యమైన సమాధానము ఏమిటన్నది మనము చూడాలి.

ఇలా యోచించుతూ పోతే గీతలోని సత్యములు, రహస్యములు బయట పడగలవు. భగవంతుడు చెప్పిన మాటలు ఎన్నో సందర్భములలో,

ఎన్నో విధములుగ మారి, చివరకు ఏడు వందల శ్లోకముల రూపముగ గీత నిలిచివున్నది. ఈనాడు మనముందున్న భగవద్గీతకు, ఆనాడు శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీతకు ఏమైనా మార్పు ఉన్నదాయని యోచిస్తే, అన్ని విధములైన ప్రశ్నలకు సమాధానము దొరకగలదు. ఆ యోచించేదేదో నిరూపణాత్మక ముగా, శాసనబద్ధముగా ఉన్నపుడు అసలైన సత్యములు బయల్పడగలవు. అన్నిటికి సమాధానములు దొరకగలవు. ఈ పంథాలో యోచించినపుడే యుద్ధరంగమున శ్రీకృష్ణుడు అర్జునునకు ఎంతసేపు బోధించాడను ప్రశ్నకు సమాధానము కూడా లభించగలదు.

వ్రాయడానికి చేతకాని లేక చదువురాని ఒక వ్యక్తి ఇంకొక ఊరిలో గల తన బంధువుకు సమాచారము తెలియజేయాలనుకొన్నపుడు, సమాచారమును వ్రాయగలిగిన వ్యక్తి వద్దకు పోయి ఉత్తరము వ్రాసిపెట్టమని అడుగుతాడు. వ్రాయుటకు ఎదుటి వ్యక్తి ఒప్పుకొన్నపుడు సమాచారము చెప్పునతడు చెప్పవలసిన ముఖ్యమైన విషయమును చెప్పి ఊరకుండును. ఆ విషయమును విన్న అతడు దానిని ఎలా పొందుపరిచి వ్రాస్తే చదువు కొనువాడు సులభముగ తెలుసుకొనగలడని యోచించి, ఎదుటివాడు అర్థము చేసుకొనుటకు తగిన విధముగ ఉండునట్లు మరియు ముందు క్షేమ సమాచారములు అడిగినట్లు, చివరిలో ముగింపును తెలియజేస్తు పొందుపరిచి వ్రాయును. చెప్పినవాడు విషయమొకటి చెప్పినప్పటికి వ్రాయువాడు దానికొక పద్ధతి, వరుస, అందము, అర్థము కలుగజేసి వ్రాసినట్లు భగవంతుడు చెప్పిన మూల సారాంశ విషయమును వ్యాసుడు శ్లోకముల రూపమున తీర్చిదిద్ది వ్రాశాడు. భగవంతుడు చెప్పిన విషయము చిన్నదైనప్పటికి అది అర్థమగుటకు అనేక శ్లోకములుగ, అనేక అధ్యాయము

లుగ వ్యాసుడు వ్రాయుట వలన ఏడువందల శ్లోకముల గ్రంథమైన గీత మన ముందున్నది. అన్ని శ్లోకముల సారాంశమును పరిశీలించి చూచితే మూల విషయము బహుకొద్దిగ ఉన్నట్లు తెలియగలదు. అన్ని అధ్యాయము లను పిండిచూస్తే సారాంశము కొద్దిదే. **"సర్వము వ్యాపించివున్న వానిని నేనొక్కనినే"** అను మాటకు విభూతి యోగమను అధ్యాయములో 42 శ్లోకములు చెప్పబడియున్నవి. **"సర్వము నేనే"** అను విషయమును సూచించుటకు 42 శ్లోకములు వ్రాయబడితే 700 శ్లోకములందు ఇమిడిన భావము కొద్ది నిమిషములలో మాట్లాడు మాటలకంటే మించి ఉండదు. చిన్న విషయమును పొడవైన జాబుగా వ్రాసుకొన్నట్లు, శ్రీకృష్ణుని చిన్న సందేశమును వ్యాసుడు పెద్దగ వ్రాసి చూపించాడే తప్ప ఇంత పొడవైన భగవద్గీత యుద్ధరంగములో జరుగలేదు. జరుగుటకు వ్యవధియూ లేదు. వ్యాసునిచే వ్రాయబడిన ఇంత పెద్ద భగవద్గీత మానవులకు సులభముగా అర్థమగుటకే తప్ప వేరు ఉద్దేశ్యము లేదని తెలియాలి.

సంజయుడెలా యుద్ధరంగములోని విషయమును ధృతరాష్ట్రునికి తెలియజేసాడన్నది గీతలోని మొదటి ప్రశ్న. ఒకవేళ సంజయుడు శ్రీకృష్ణుని సందేశమును, ఆయన విశ్వరూపమును తెలుసుకోగలిగాడనుకొందాము. అపుడు అర్జుననకేగాక ఆ విషయము సంజయునికి, ధృతరాష్ట్రునికి కూడా తెలిసినట్లగును. అలా యుద్ధరంగము మొదటిలోనే శ్రీకృష్ణుడు ఫలానాయని తెలిసియుంటే సంజయుడు ధృతరాష్ట్రుడు ఇద్దరు యుద్ధరంగములోనికే సరాసరి పరుగెత్తిపోయి యుద్ధాన్ని నిలిపియుండెడివారు. అదియును గాక గీతా బోధ సంజయుడు వినియుంటే **"నీకు తప్ప"** అని భగవంతుడు అర్జునునితో చెప్పిన మాటే అసత్యమగును. భగవంతుని మాట ఎప్పటికీ

అసత్యము కాదు. సంజయుడు గీతను విన్నాడన్న మాటే అసత్యమంటే సంజయుడు విని చెప్పకపోతే భగవద్గీతయే లేదు కదా! అను సంశయము ఏర్పడగలదు. ముందు నుయ్యి వెనుక గొయ్యిగ వున్న ఈ ప్రశ్నకు సమాధానము దొరక లేదంటే ఇంతవరకు మనము గీతను సరిగా అర్థము చేసుకోలేదని తెలియుచున్నది. గీత అడ్డంకుల మార్గములో అర్థమైనది గాని, సంశయ రహితమైన మార్గములో అర్థము కాలేదని తెలియుచున్నది. ఇటువంటి ప్రశ్నలకు జవాబు చెప్పలేని స్థితిలో తాముండియు, ప్రజల దృష్టిలో తెలిసిన వారిగా చలామణి అగుచున్న కొందరు మీ జ్ఞానము ఏపాటిదని మమ్ములను హేళనగా మాట్లాడడము కూడా జరిగినది. అలా వారు మమ్ములను వెక్కిరించినా ఫరవాలేదు. వారి మూలముగా ప్రజలు గీతను సరియైన మార్గములో అర్థము చేసుకోలేక పోయారన్నదే మా బాధ. ఇంతవరకు సత్యమైన విషయములు ఎవరి బలహీనతతో బయటికి రాలేదో ప్రజలు గ్రహించగలరు. బ్రహ్మవిద్యలో సత్యమును అన్వేషించువారికి, హేతువాదులకు ఇంతవరకు చాలాచోట్ల లభించిన జ్ఞానములో వారియందు ఉద్భవించిన ప్రశ్నలకు జవాబులు దొరకక ఎందరో నాస్తికులైనారు. "మా ప్రశ్నలకు జవాబులు లేవు. అంతా బూటకము, మాటలతో మభ్యపెట్టడము తప్ప మరేమీలేదు. దేవుని పేరు చెప్పుచూ సంశయాలతో కూడుకొన్న జ్ఞానము చెప్పుచున్నారు" అని నాస్తికులు అంటున్నారు.

అలాంటి నాస్తికులు కూడా మా జ్ఞానము ద్వారా వారి ప్రశ్నలకు జవాబులు తీసుకొని, ఈ పద్ధతి ప్రకారమైతే దేవుడున్నాడని ఒప్పుకొను చుండగా మిగతావారు వెక్కిరించినా ఫరవాలేదు. చాలామంది గీత రచయితలు మేము అడుగు ప్రశ్నలకు జవాబు చెప్పలేరు. ఎందుకనగా

గీతలో విశ్వ రూపమునకు ఆకారమును కల్పించి చెప్పారు. అక్కడ వారు చెప్పినట్లు కోరలు, ముఖము, నోరును చిత్రించుకొంటూ పోతే పరమాత్మ రూపము వికృతమైన పెద్ద పిశాచి ఆకారమును పోలియుండును. అలాంటిదా పరమాత్మ ఆకారము? దీనికేమి సమాధానము చెప్పగలరు? దేవుడు పల్కిన **'చాతుర్వర్ణము'** అను మాటకు వివరము బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్రులని కులముల పేర్లు చెప్పి కుల,మత భేదములు కల్గించు అజ్ఞానుల మాటలవలె దేవుని మాటలను తీర్చిదిద్దారు. వారి మాటల ప్రకారము భూమి మీద హిందూమతమునకే సంబంధములేని మతములలోని మనుజులలో పై చెప్పిన నాల్గుకులములు లేవే! వారిని ఏ దేవుడు సృష్టించాడు? ప్రపంచమంతా ఒకే దేవుడైనపుడు చాతుర్వర్ణమను మాట వారికి వర్తించదా? ఈ నాలుగు కులాలు లేని దేశములెన్నో ఉన్నాయి. వారిని సృష్టించిన వాడు ఎవడో చెప్పగలరా?

గీతయందు జ్ఞానయోగమను అధ్యాయము మొదటిలో ఆదియందే సూర్యునికి చెప్పియుంటినని భగవంతుడు చెప్పినపుడు, సూర్యుడొక మనిషి కాదు కదా! అది ఒక గోళము గదా! అలాంటి గోళమునకెట్లు చెప్పాడు? ఎంతో దూరమునున్న సూర్యుడెట్లు వినగలిగాడు? అను ప్రశ్నకు జవాబు చెప్పగలరా? ప్రకృతి చేత పుట్టినది, ప్రకృతి సంబంధమైనది శరీరమని, శరీరములోని కదలికశక్తి పురుషుడైన పరమాత్మదని, గుణత్రయ విభాగ యోగములో 3,4 శ్లోకములలో ఉండగ, ప్రక్క అధ్యాయమైన పురుషోత్తమ ప్రాప్తియోగములో 16, 17 శ్లోకములలో **క్షర అక్షర పురుషోత్తములు**గ పురుషున్ని మూడు విభాగములు చేసి చెప్పియుండగ, ఆ శ్లోకముల వివరము కేవలము పురుషునికే చెప్పక ప్రకృతి సంబంధమైన శరీరమును ఎందుకు

తీసుకొన్నారని అడిగిన జవాబు చెప్పగలరా? ఇంతవరకు ఎందరిచేతనో వ్రాయబడిన గీతలలో ఇటువంటి ప్రశ్నలుగ మిగిలిన విషయములెన్నో కలవు. కనుక ఇప్పటికైనా మేల్కొని, పవిత్రమైన కాలమును వృథా చేయక, జ్ఞానము సముద్రములాంటిదని, దానిలో ఇంకా మనకు తెలియని విషయము లెన్నో కలవని, తెలుసుకొనుటకు ప్రయత్నిద్దాము.

దూరముగ కురుక్షేత్రమందు జరుగు యుద్ధమును సంజయుడు చూడగల్గుచున్నాడనుకొందాము. అక్కడ ఆయనకు కనిపించునది కేవలము ప్రకృతి దృశ్యము. అక్కడున్న మనుజులు, ఏనుగులు, గుఱ్ఱములు, రథములే కనిపిస్తాయి. నేడు మనము చూచితే దగ్గరున్నవి మాత్రమే కనిపించును. ఆనాడు సంజయుడు చూస్తే దగ్గరున్నవి కాక దూరమున్నవి కూడా కనిపించాయట. అలా చూడగల్గు శక్తి ఆనాడు సంజయునికుండెడిదను కొందాము. దూరముగ యుద్ధరంగములో గల అర్జునుడు శ్రీకృష్ణుడు కనిపించి ఉండవచ్చును. కాని అంతరంగమున లోదృష్టియైన జ్ఞానదృష్టికి కనిపించు పరమాత్మ దర్శనమెలా కనిపించింది? సంజయుడు యుద్ధరంగము మొదటి నుండి చూచాడన్నపుడు ప్రకృతి సంబంధమైన బయటి దృశ్యములే కనిపించియుండును, కాని పరమాత్మ దర్శనము కనిపించి ఉండదని తెలియుచున్నది.

ఇక్కడ కొందరికొక అనుమానము కూడ రావచ్చును. అది ఏమనగా! శ్రీకృష్ణుడు రాయబారము కొరకు కౌరవసభలోనికి పోయినపుడు, అచట దుర్యోధన దుశ్శాసనులు మొదలగువారు తాడుతో బంధించవలెనని రాగా, ఒంటరియైన శ్రీకృష్ణుడు వారి తాళ్లకు బంధింపబడక విశ్వరూపము చూపాడు కదా! అపుడు కన్నులు మిరుమిట్లు గొల్పు ఆ రూపమును చూడలేక వారు

క్రిందపడిపోగా, ఆ రూపమును చూడవలెనను ధృతరాష్ట్రుని కోర్కెమేరకు శ్రీకృష్ణుడు ఆయన అంధత్వమును తీసివేసి కన్నులు కనిపించునట్లు చేశాడనీ, మరియు అపుడే ధృతరాష్ట్రుని భార్య గాంధారిదేవి కూడా తన కళ్లకు కట్టుకొన్న గుడ్డ తీసి విశ్వరూపము చూచినదని విన్నాము. ఆనాడు అందరు మామూలు కన్నులతోనే కదా! విశ్వరూపమును చూచినది. అటువంటపుడు యుద్ధ సమయములో అర్జునునికి చూపిన విశ్వరూపమును సంజయు డెందుకు చూచియుండడని అడుగవచ్చును. దానికి మా సమాధాన మేమనగా! వారి మాట ప్రకారము దూరముగనున్న సంజయునికే విశ్వరూపము కనిపించియుంటే అచటనే దగ్గరలో నున్న సైన్యమునకు, ఇటు పాండవులకు, అటు కౌరవులకు అందరికీ కనిపించియుండాలి. అట్లు అందరికీ కనిపించినట్లు ఋజువే లేదు. దగ్గరున్న వారికే కనిపించని విశ్వరూపము దూరముగ ఉన్న సంజయునికి కనిపించిందనడము పూర్తి అసత్యము. అట్లే రాయబారమున విశ్వరూపమును కొందరు చూచుట, కొందరు చూడకుండా పోయారను మాట కేవలము అభూత కల్పనయే గాని నిజము కాదు. ఆత్మ, పరమాత్మలు ఇంద్రియాలకు అగోచరమైనవి. కంటికి కనిపించవు, చెవులకు వినిపించవని భగవంతుడు గీతయందే తెలిపియున్నాడని మరువకూడదు. అలా తెలిపియుండగ పరమాత్మ స్వరూపమైన విశ్వరూపము కంటికి కనిపించిందనడము ధర్మవిరుద్ధమైన మాట. కనిపించినదని చెప్పువారుంటే భగవద్గీత రాజవిద్యా రాజగుహ్యా యోగమను అధ్యాయములో నాల్గవ శ్లోకమున **"మయాతత మిదం సర్వం జగదవ్యక్త మూర్తినా"** "ఇంద్రియములకు కనిపించక ఈ ప్రపంచమంతా నేను వ్యాపించియున్నాను." అని ధర్మయుక్తముగా చెప్పిన భగవంతుని మాటకే

వ్యతిరేఖముగ చెప్పినవారగుదురు. అందువలన గీతను జాగ్రత్తగా పరిశీలించి ధర్మబద్ధముగా చెప్పాలంటే, సంజయుడు తన కన్నులతో విశ్వరూపమును ఏమాత్రము చూడలేదు. రాయబారమున విశ్వరూపము చూపుటకు అదేమైనా గారడివిద్య లాంటిదా! అవసరమొచ్చినపుడంతా విశ్వరూపము చూపితే దానికి విలువుంటుందా! అలా చూపించునదేయైతే విశ్వరూపసందర్శన యోగములో 47వ శ్లోకమున **"నీవు తప్ప మరి ఎవ్వరును దీనిని చూచిన వారు లేరు"** **అను మాట మరియు 52వ శ్లోకమున "అర్జునా ఈ రూపమును చూడవలెనని దేవతలు కూడ కోర్కె కలిగియున్నారు. అయినను నీవు తప్ప ఎవరును దీనిని చూచిన వారు లేరు".** అను మాట పనికిరానిదై పోవును. అలాంటపుడు భగవంతుడు పల్కిన మాట నిజమా లేక మానవులు చెప్పిన మాట నిజమా? అని పరిశోధించి చూచితే, భగవంతుడు చెప్పినది సిద్ధాంతపరమైన శాస్త్రవచనమని, మానవుడు చెప్పినది నిరూపణకురాని అశాస్త్రీయవచనమని తెలియుచున్నది. అలాకాక విశ్వరూపమును యుద్ధ రంగములో సంజయుడు, రాయబారములో మిగతావారు, చూచారంటే ఎవరూ చూడలేదను భగవంతుని మాట అసత్యమై మొత్తము భగవద్గీతయే అసత్యమగును.

పురుషుడైన పరమాత్మ, ప్రకృతియైన మాయ యొక్క రహస్యములు తెలియాలంటే చాలా కష్టము. ఎచట పురుషుడున్నాడో అచట ప్రకృతి కూడా గలదు. ఎచట ధర్మమున్నదో అచటనే అధర్మము కూడా ఉన్నది. అట్లే ధర్మముల కూడలియైన భగవద్గీతయందు కూడా అధర్మపు వాసన వుండనే ఉన్నది.

అందువలన పూర్తి వివరణ చేయగలిగినపుడే అందులోని ధర్మములను స్వీకరించి అధర్మములను విడనాడగలము. అటువంటి వివరము ప్రకారము చూస్తే గీతను 700 శ్లోకముల రూపముగ భగవంతుడు చెప్పలేదు. మరియు సంజయుడు విశ్వరూపమునుగాని, యుద్ధరంగములోని ప్రకృతి దృశ్యమును గాని చూడలేదు. అనగా యుద్ధరంగమున జరుగుచున్న ప్రత్యక్ష దృశ్యమును కూడా చూడలేదు. ఇక్కడ కొందరికి ఆశ్చర్యము కల్గి సంజయుడు చెప్పగ ధృతరాష్ట్రుడు విన్న మాటలేగదా భగవద్గీత రూపముగ నున్నదను అనుమానమును వ్యక్తము చేయవచ్చును. దానికి మా సమాధాన మేమనగా! భగవద్గీత కేవలము శ్రీకృష్ణుడు అర్జునుడు మాట్లాడిన విషయమే గాని ఇతరులకు ఏమాత్రము సంబంధము లేదు. అలాకాక గీత, సంజయ ధృతరాష్ట్ర సంభాషణే అయివుంటే గీతకు సంజయ ధృతరాష్ట్ర సంవాదమని పేరు కల్గెడిది. శ్రీకృష్ణార్జున సంవాదమని పేరు కల్గెడిది కాదు.

గీతను వ్రాసిన వ్యాసుడు సంజయ ధృతరాష్ట్రులు మాట్లాడినట్లు వ్రాశాడు కదా! ఇది అబద్ధమా? అని కూడా కొందరడుగవచ్చును. దానికి మా సమాధానము ఏమనగా! వ్యాసుడు తెలివిగ శ్రీకృష్ణార్జునులు మాట్లాడిన విషయమంటూనే ఆ విషయమును సంజయ ధృతరాష్ట్రులు మాట్లాడినట్లు చిత్రీకరించాడు. ఆనాడు వ్యాసుడు అలా చేయడములో ఒక విశేషము గలదు. ప్రజలు సులభముగా అర్థము చేసుకోవాలను ఉద్దేశ్యముతోనే సంజయ ధృతరాష్ట్రులపాత్ర కల్పించి కొద్దిపాటి గీతను 700 శ్లోకముల రూపముగా చేశాడు. మంచిని బోధించుటకు చిన్న పిల్లలకు బూచోనిని కల్పించి కథ చెప్పినట్లు, వ్యాసుడు కొంత పొడవుగ కొన్ని పాత్రలు కల్పించి చెప్పడములో తప్పులేదు. అయినప్పటికి చిన్న పిల్లలకు చెప్పు కథలో

బూచోని పాత్ర ఎంత అసత్యమో, గీతలో సంజయ ధృతరాష్ట్రుల పాత్రలు మరియు 700 శ్లోకముల పొడవు అంతే అసత్యమగును.

కొందరు పెద్దలు తమ జ్ఞానమును పుస్తక రూపములో వ్రాయునపుడు దానినెట్లు చెప్పవలెనని యోచించి, ఎట్లు చెప్పితే ప్రజలు నమ్మగలరని ఆలోచించి, కొన్ని పాత్రలు కల్పించి, వారి సంభాషణ రూపములో వ్రాశారు. ఉదాహరణకు అటువంటివే "సీతా రామాంజనేయ సంవాదము", "శ్రీకృష్ణరుక్మిణీ సంవాదము", "శివపార్వతి సంవాదము", "గురుశిష్య సంవాదము" మొదలగునవి గలవు. ఇలా ఎన్నో సంవాదరూపముగ వ్రాయబడియున్నాయి. కాని నిజముగ సీత రామాంజనేయులు, శ్రీకృష్ణ రుక్మిణీలు మాట్లాడలేదు. అట్లే శివపార్వతులు, గురుశిష్యులు మొదలైన పాత్రలన్ని కల్పితమేనని తెలియాలి. అలాగే సంజయ ధృతరాష్ట్రులు కూడా కల్పితమే అగుదురు.

ఇపుడు భగవంతుడు చెప్పిన గీత వ్యాసునికెలా తెలిసిందను ప్రశ్న కూడా రాగలదు. మరియు గీతను వ్యాసుడు ఎవరి ద్వారా తెలుసుకొన్నాడన్న ప్రశ్న కూడ రాగలదు. దానికి మా సమాధానమేమనగా సావధానముగ పరికించి చూచితే శ్రీకృష్ణుని ద్వారా తెలుసుకొన్న అర్జునుడే తాను తెలుసుకొన్న విషయమును యుద్ధానంతరము కొంత కాలమునకు వ్యాసునికి స్వయముగా తెలిపియుండాలి. అర్జునుని ద్వారా తెలుసుకొన్న విషయమును పాత విషయమనిపించనట్లు, అపుడే జరుగుచున్న తాజా విషయమన్నట్లు, సంజయ ధృతరాష్ట్రుల పాత్రలు కల్పించి వ్యాసుడు వ్రాశాడు. అలా వ్యాసుడు వ్రాయుట వలన ఎవరికీ అనుమానము రాలేదు. ఆలోచించని బోధకులు కూడా అలాగే చెప్పుచూ పోయారు. ప్రజలంతా అదే నిజమనుకొన్నారు.

కాని యోచించు కొందరికి మాత్రము గీత అడ్డగీతగ తోస్తున్నది. ఆలోచించు వారికి కొంత అసత్యము అందులో కనిపిస్తున్నది. జ్ఞానదృష్టి కల్గిన వారికి గీతరూపమే వేరుగా కన్పిస్తున్నది. వారందరు ఏది నమ్మాలో, ఏది నమ్మ కూడదో తెలియక నాస్తికులుగా మారజొచ్చారు. ఇటువంటి అర్థము కాని సమయములో గీత సత్యమైనదని, హేతుబద్ధమైనదని, అందులోని విషయములు సిద్ధాంతపరమైన శాసనములని చెప్పుట మావంతయినది.

సంజయునికి సంబంధములేదని చెప్పడముతో భగవద్గీత నిజముగ భగవద్గీతయే అగును. మధ్యలో సంజయ గీత కాదు. దీనితో భగవద్గీత పెద్ద మలుపు తిరిగినట్లగును. ఇంత పెద్ద మలుపు త్రిప్పితే గాని చిక్కులుగల్గు తప్పుదారి వదలి, ఆటంకములు లేని మంచి దారిలోనికి కలుసుకోలేము. అందువలన పాఠకులు కడు జాగ్రత్తగా సత్యాసత్యములను యోచించి తెలుసుకోవాలని కోరుచున్నాము.

ఇప్పుడొక విప్లవాత్మకమైన ప్రశ్న వేసుకొందాము. అది ఏమనగా! భగవంతుడు చెప్పినది భగవద్గీత అని అర్థముగదా! అలాంటపుడు మనము చదువుచున్న భగవద్గీత 18 అధ్యాయములుగ ఉన్నది. అందులో మొదటి అధ్యాయము అర్జున విషాద యోగముతో మొదలైనది. అర్జున విషాద యోగము కూడ భగవద్గీతయేనా! లేక కాదా? దీనికి సమాధానము చూస్తాము.

ఒక డాక్టరు, ఒక రోగి మాట్లాడుకొనుచున్నారనుకొందాము. రోగి తనకున్న రోగమును గూర్చి చెప్పగ, డాక్టరు రోగనివారణకు కావలసిన మందులు పత్యములు జాగ్రత్తలు మొదలగునవన్నీ చెప్పాడనుకొందాము. ఇప్పుడు దేనిని వైద్యమంటాము? డాక్టరు చెప్పిన విషయమును మాత్రమే

వైద్యమంటాము కదా! రోగి చెప్పిన దానిని వైద్యమనము కదా! అలాగే అర్జునున్ని రోగి అనుకుందాము. శ్రీకృష్ణున్ని వైద్యుడు అనుకుందాము. అలాంటపుడు శ్రీకృష్ణుడు చెప్పినదే వైద్యముగాని, అర్జునుడు చెప్పినది వైద్యము కాదుకదా! అర్జునుడు తనలోనున్న అజ్ఞానమనే రోగాన్ని బయట పెట్టినపుడు, జ్ఞానమనే వైద్యమును శ్రీకృష్ణుడు చెప్పినపుడు, ఆ విషయమునకు వైద్యమని పేరుపెట్టితే, అది కేవలము శ్రీకృష్ణుని మాటలకే వర్తించాలి. కురుక్షేత్ర యుద్ధమున అర్జునుడు తనలోని విషాదమును బయట పెట్టగా, సర్వదుఃఖములను పోగొట్టు జ్ఞానమును శ్రీకృష్ణుడు చెప్పాడు. అపుడు ఆయన మాటలకే భగవద్గీతయను పేరు కల్గినది.

"భగవద్గీత" అనగా భగవంతుడైన శ్రీకృష్ణుడు పల్కినదేగాని అర్జునుడు పల్కినదికాదని తెలియుచున్నది. అలాంటపుడు భగవద్గీత ఎక్కడి నుండి మొదలైనదను ప్రశ్న ఉద్భవిస్తే! వైద్యులు చెప్పినదే వైద్యమన్నట్లు భగవంతుడు చెప్పినదే భగవద్గీతయగును. కావున భగవంతుని మాటలు ఎక్కడినుండి మొదలైనవో అక్కడినుండే భగవద్గీత మొదలైనదని నిస్సంకోచముగా చెప్పవచ్చును. మనకు అవసరమైనవి, మనము తెలుసుకో తగిన విషయములు, భగవంతుని మాటలతోనే మొదలైనవి. భగవంతుని మాటలు జీవులు తెలుసుకోతగ్గ హద్దు కావున వాటిని **"గీత"** అనడము జరిగినది.

ఇక్కడ కొందరికొక సంశయము రాగలదు. అదేమనగా! రోగి లేనిది వైద్యుడు, రోగము లేనిది వైద్యము అవసరము లేదు కదా! అలాంటపుడు అర్జునుడు చెప్పిన విషాదయోగము భగవద్గీతలో ప్రాముఖ్యము కాదా! అని అడుగవచ్చును. దానికి సమాధానమేమనిన విషాదమన్నది

ఆనాటి అర్జునునికే కాక ఈనాటి మానవులందరికీ విషాదమున్నది. అలాంటపుడు గీత మానవులందరికీ అవసరము. విషాదమున్నది ఆనాటి అర్జునునికేనన్నట్లు ఆయన యొక్క విషాదమునే చెప్పుకోనవసరము లేదు. శ్రీకృష్ణుడు చెప్పిన మాటలు భవరోగములున్న వారందరికీ వైద్యములాంటివే, భవరోగములనునవి మానవులైన మనందరకున్ననే ఉన్నవి. కావున అర్జున విషాదయోగమను అధ్యాయమును భగవద్గీత అను పేరుతో చెప్పు కోనవసరము లేదు. భగవద్గీతను ప్రతి పుస్తకములోను భగవంతుడు చెప్పిన విషయముల నుండియే ప్రారంభించి వ్రాసి ఉంటే ఎంతో బాగుండేది. అలాకాక ప్రతి భగవద్గీతలోను అర్జున విషాదయోగముతో మొదలు పెట్టిన దానివలన చదివిన వారందరు శ్రీకృష్ణుడు అర్జునునకు చెప్పాడని, ఆ విషయములు అర్జునుని కోసమేనని, అర్జునుని చేత యుద్ధము చేయించే దానికొరకేనని, అధైర్యపడిన పార్థుని ధైర్యపరుచుటకేనని, కేవలము అర్జునుని నిమిత్తమే భగవద్గీత ఉన్నట్లు తలచుచున్నారు. అర్జున విషాదయోగము చదివిన కొందరు "అర్జునునకు బాధ ఉన్నది. కావున ఆయనకది అవసరము. మాకేమీ బాధ లేదు కావున మాకు అవసరము లేదు" అనుచున్నారు. ఇక్కడ ముఖ్యముగా చదివేవానికి తన నిమిత్తమే దీనిలోని విషయములు గలవను తలంపురావడము లేదు. అందువలన నేడు భగవద్గీత పారాయణము చేయుటకే ఉన్నదని, కంఠాపాఠము చేసుకొని పారాయణము చేయుచున్నారు. కాని దాని అర్థము గూర్చి ఎవరూ యోచించడము లేదు.

బాగా పారాయణము చేయు ఒకరి వద్దకు పోయి మీరు శ్లోకములు బహుచక్కగా పారాయణము చేయుచున్నారు. అందులోని అర్థము కూడా మీకు బాగా తెలిసివుండునని అడుగగా! అందులకాయన "అర్థముతో మాకు

పనిలేదు, పారాయణము చేయడము మంచిదని చేయుచున్నాము” అన్నాడు. ఆ శ్లోకములు ఎందునిమిత్తము చెప్పబడినవో తెలియకుండా కేవలము పారాయణము చేయడము ఏమి మంచిదని మేము అడుగగా! ఆయన (శ్రీకృష్ణుడు) ఏమి చెప్పితే మనకేమి? ఏమి చెప్పాడని చూచుకోవలసింది అర్జునుడు, మనము కాదు. మనము పెద్దలు చెప్పినట్లు పారాయణము చేయడము మంచిది, కాని ఇదెందుకు, అదెందుకని అడగకూడదు అని గద్దించి చెప్పాడు. ఇలా చాలామంది గీతలోని మొదటి అధ్యాయమైన అర్జున విషాదయోగముతో గీత యొక్క భావమునకు దూరమైపోవుచున్నారని తెలియుచున్నది. కావున మేమిపుడు వ్రాయు భగవద్గీతలో అర్జున విషాద యోగము అను అధ్యాయము లేకుండా కేవలము భగవంతుడు చెప్పిన మాటల నుండియే మొదలు పెట్టి భగవద్గీతయను పేరుకు అర్థము సార్థకమగునట్లు వ్రాయదలిచాము.

కొందరు తెలివైనవారు గీతాపారాయణము మీద దృష్టి పెట్టక, అందులో శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడని చూచేవారు కూడా గలరు. అటువంటి వారు, అందులో సత్యము తెలుసుకోవాలనుకొన్నవారు, గీతను పూర్తిగా చదివినప్పటికీ, అందులో నుండి ఏమీ తెలుసుకోలేక చివరకు ఎన్నో సంశయములనుకల్గి, ఇది మనకేమి అర్థము కావడము లేదు. ఇందులోని విషయములు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నాయి. ఇది అర్జునునితో యుద్ధము చేయించుటకొరకు అతనిని ఉత్సాహ పరుచుటకు పల్కిన పల్కులేకాని, సిద్ధాంతపరముగ లెక్కించు విషయములు లేవనుచున్నారు. ఆ మాట విన్నమేము **“భగవద్గీత ధర్మయుక్తమైనది, శాస్త్రబద్ధమైనది. అటువంటి దానిని సిద్ధాంత పరముగ లేదనుట ఏమి మాట”** అని అడుగగా!

వారు వారికున్న అనుమానములను ఇలా చెప్పుచున్నారు. "ఏమిటయ్యా గీతలో ఉండేది? గ్రుడ్డిగా చదివేవారికైతే సరిపోతుంది. వివరణా దృష్ఠితో చదివే మాలాంటి వారికి సరిపోదు. ఒక చోట ఇంద్రియములకు తెలియనిది 'ఆత్మ' అంటారు, మరియొక చోట 'ఓం'అను అక్షరమే దేవుడంటారు, అక్కడ కనిపించని వినిపించని వాడు ఇక్కడ కనిపించి వినిపించే 'ఓం' ఎట్లయ్యాడు? ఒకచోట ప్రకృతియే అంతాచేస్తున్నది, నేను ఏమీ చేయలేదు చూస్తున్నాను, కేవలము సాక్షిని మాత్రమేనని చెప్పి, మరియొక చోట అన్నీనేనే చేస్తున్నాను, బొమ్మలాట మాదిరి ఆడిస్తున్నాననడము ధర్మమా? సిద్ధాంతమా? ఒకచోట నాకందరూ సమానమని, అందరికి నేను సముడనని చెప్పినవాడు, మరియొక చోట హెచ్చు తగ్గు కులములుగ పుట్టిస్తున్నాననడము దైవత్వమా? ఒకచోట గుణముల వలననే కార్యములు జరుగుచున్నవంటాడు మరియు గుణములను త్యజించమంటాడు. మరియొక చోట గుణములు త్యజించి పనులు మానుట తామసము అంటాడు. అలా పనులు మానకూడదంటాడు. ఒక చోట కుక్కను, ఏనుగును, చండాలుని అందరినీ సమానముగా చూడమంటాడు. మరియొక చోట వాడు శత్రువు వానిని చంపుము అంటాడు. ఒక చోట ఆత్మ చంపబడదంటాడు, మరియొక చోట అందరిని నాశనముచేయు కాలుడను నేనే అంటాడు. ఈ విధముగ గీతలో ఎన్నో దిక్కు తెలియని మాటలున్నాయి. అందువలన అర్థముతో పనిలేకుండ కంఠాపాఠముగ చదువు వారికి సరిపోతుంది గాని మాకు నచ్చదు పో!" అంటున్నారు.

భావమేమిటని చూచేవారికి గీతలో కొన్ని సంశయములు వచ్చు మాట నిజమే. అంతమాత్రమున గీతను అశాస్త్రీయము, సిద్ధాంతముకాదని చెప్పుటకు వీలులేదు. గీతను తెలుగులోనికి అనువదించి అర్థము చెప్పువారు

సరైన విధముగా చెప్పలేక పోవడము వలన పై విధముగ అనుమానములు కొందరికి వచ్చి ఉండవచ్చును. సత్యము చెప్పాలంటే ఆనాడు భగవంతుడు తెల్పిన గీత నేటి వరకు అర్థము కాలేదనియే చెప్పవచ్చును. ఎందుకనగా భగవద్గీతను సక్రమముగ అర్థము చేసుకోవాలంటే ముఖ్యముగ నాలుగు సూత్రములను అనుసరించి చదువ వలసియుండును. వ్రాయువారు కూడా ఆ నాలుగు సూత్రముల ప్రకారమే వ్రాసి ఉండవలెను. అలా సూత్రబద్ధముగ కాక ఇష్టమొచ్చినట్లు వ్రాయువారికి, ఇష్టమొచ్చినట్లు చదువువారికి గీతలోని అంతరార్థము ఎప్పటికీ అర్థము కాదు. ఇంతవరకు ఈ నాలుగు సూత్రములను ఎవరూ అనుసరించలేదు. కావున గీత యొక్క స్వరూపము ఎవరికీ అర్థముకాలేదనియే చెప్పవచ్చును. ఈ మాటకు కొందరికి కోపము కూడ వచ్చివుండవచ్చును. గీత మాకు తెలియదా? అని మమ్ములను దూషించినా ఫరవాలేదు. ఇంతవరకు సంశయరహితమైన గీత లేదు! అందువలన సంశయరహితమైన గీత కావాలంటే ముఖ్యమైన నాలుగు సూత్రములు గీత మీద పెట్టి చదవాలి. ఆ నాల్గు సూత్రములేవియనగా!

1. చదువుచున్న శ్లోకము జీవాత్మకా, ఆత్మకా, పరమాత్మకా, ప్రకృతికా? ఎవరిని గూర్చి చెప్పబడినది?

2. చదువుచున్న శ్లోకము బ్రహ్మయోగమునకా లేక కర్మ యోగమునకా దేనికి సంబంధించినది?

3. చదువుచున్న శ్లోకము సాకారమునకా, నిరాకారమునకా ఎవరిని గూర్చి చెప్పినది?

4. చదువుచున్న శ్లోకము శాస్త్రబద్ధమా! కాదా?

ఈ నాలుగు సూత్రములు గీత మీద ప్రయోగించి చూడకపోతే అది ఆకారప్రాయమేయగును గాని అర్థసహితము కాదు. ఈ నాల్గు సూత్రముల ప్రకారము ఇంతవరకు ఏ భగవద్గీత వ్రాయబడియుండలేదు. కావున వాటిలో ఎన్నో సంశయములు మిగిలినవనుటలో తప్పులేదు. సంశయరహిత జ్ఞానము గీత నుండి అర్థము కావాలంటే తప్పక పై సూత్రములను అనుసరింప వలసివుండును. పై సూత్రములలో నాల్గవ సూత్రమును గీత మీద వర్తింపజేస్తే, అందులోని అశాస్త్రీయ కల్పిత శ్లోకము లన్నియు బయటపడగలవు. భగవంతుని ఉద్దేశ్యమునకు ఏ శ్లోకములైతే భిన్నముగనున్నవో అవన్నియూ ఈ సూత్రముతో దొరికిపోవును. భగవంతుడు చెప్పిన భావమంతయూ శాస్త్రబద్ధమే, కావున ఆమాటలు చదివిన వారికి ఎటువంటి సంశయములు మిగలవు. పై నాలుగు సూత్రములకు సంబంధము లేని శ్లోకములు భగవద్గీతకు ఏ మాత్రము సంబంధములేదని చెప్పవచ్చును. ఇపుడు ఈ సూత్రములు ప్రయోగించి గీతామహత్యమునకు, గీతకు సంబంధమేమైనా కలదేమో చూచెదము.

గత కాలములోని పెద్దలు ఏదో మంచి చేయాలనుకొంటే ఆ పనులు నేటి సమాజములో దురదృష్ఠవశాత్తు అర్థములేనివై, అనర్థములతో కూడుకొన్నవై నిలిచినవి. పెద్దలు ఆశించిన ఫలితములకంటే వేరు ఫలితములు ఎదురైనవి. ఉదాహరణకు యమలోకమును గురించి అది ఎక్కడోవుందని, అక్కడ పాపముల పట్టిక ప్రకారము నరకము అనుభవింప వలసి ఉంటుందని భయోత్పాతము కల్గునట్లు వాస్తవానికి అక్కడ లేని యమలోకమును గురించి వర్ణించారు. దాని వలన ప్రజలకు పాపమంటే భయముకల్గి, పాపపు పనులు చేయకుందురని పెద్దల భావము. వారిది

మంచి భావమేయైనప్పటికి దాని ఫలితము ఆశించినట్లు లేకుండా ప్రజల యందు వేరు విధముగా తయారై పోయినది. పాపము చేయువానికి పాపభీతి కల్గడములేదు. చేయుపని చెడ్డదని తోచినప్పటికీ అది ఆ సమయానికి అనుకూలమైన పనియని పాపమువస్తే రానీలేనని, యమ లోకానికి పోయినప్పుడు కదా అనుభవించేదని, మరణించిన తరువాత ఏమో జరుగునని ఇపుడెందుకు వదులుకోవాలని, అపుడు ఏమి జరుగుతుందో ఎవడు చూచాడని, యమలోకమనునది దృష్టాంతము లేని మాటయని ఇష్టమొచ్చినట్లు ఎవరంతకు వారనుకొనుటకు మొదలు పెట్టారు. వాస్తవానికి పాపభీతి లేకుండ పోయినది.

పెద్దలు యమలోకము ఎక్కడో ఉందని వర్ణించక ఇక్కడే ఉందని, భూమి మీద అనుభవించు కష్టబాధలన్నియు యమబాధలేనని, వాస్తవము తెలిపియుంటే ప్రత్యక్షముగ జరుగు ఘోరమైన బాధలను చూచి, మానవుడు పాపము యొక్క పరిణామమిట్లుండునని తెలుసుకొని, భయముకల్గి పాపపు పనుల నుండి తప్పించుకొనెడివాడు. ఉన్నదున్నట్లు చెప్పక మానవులకు అర్థము కావాలని కథల రూపముగ అల్లి చెప్పిన మాటలు మానవులకు పెడదారిని చూపినవి. అట్లే ఈనాడు "గీతామహత్యము" వలన గీత ఎడల మానవుల భావము పెడదారియే పట్టినదని చెప్పవచ్చును.

కొందరు పెద్దలు గీతను అందరూ చదువవలెనని, అందరికి దాని యందు భక్తి కల్గునట్లు చేయవలెనని, గీతామహత్యమును ప్రకటించారు. దానివలన ప్రజలు మహత్యమునందు కల్పించిన ఫలితముల మీదనే మనస్సును లగ్నము చేసి గీతలోని విషయములను వదలివేశారు. మహత్యములో ప్రకటించిన ఫలితములే కావాలనుకొంటున్నారు. గీతయందు

ప్రకటించిన ధర్మములను చూడలేక పోవుచున్నారు. కొందరు పెద్దలు మంచిదని తెలిపిన గీతామహత్యము, మానవుల ఎడల బెడిసికొట్టి అధర్మముల వైపు మరల్చినది. ఆ విధముగా మారుటకు గీతామహత్యము నందు భగవద్గీతకు వ్యతిరిక్తమైన మరియు ధర్మవిరుద్ధమైన మాటలెన్నో గలవు. అందువలన మనమందరము గీతా మహత్యమంటే ఏమిటో తెలుసుకోవాలి.

భగవంతుడు గీతయందు ఏ ఉద్దేశ్యమును ప్రకటించాడో ఆ ఉద్దేశ్యమునకు వ్యతిరిక్త భావములు గీతామహత్యమందు వ్రాయబడుట విచిత్రము. గీతయందు భగవంతుడు ధర్మములు తెలిపియుంటే, ధర్మములకు వ్యతిరేఖముగనున్న వాక్యములను గీతామహత్యములను పేరుతో ఎందరో మరిమరి చెప్పుచు మానవాళిని ప్రక్కదారి పట్టించడము మరీ విచిత్రము. అంతో ఇంతో జ్ఞానమున్నవారు కూడ గీతామహత్యము, గీతకు వ్యతిరేఖముగ ఉన్నదేనని యోచించక నిత్యము పారాయణము చేయడము మరిమరి విచిత్రము. ఈ మా మాటలకు కొందరికి కోపమొచ్చి మా మాటలు అజ్ఞాన పరమైనవని గొంతెత్తి అరవవచ్చును. పాఠకులుగా మీరు స్వయముగా యోచించు స్థితికి రండి. ఒకనాడు సత్యమును చెప్పిన ఏసుప్రభువును ఆనాటి జ్ఞానులు దైవదూషణ చేయువానిగా లెక్కించి హింసించి చంపారు. సత్యము తెలుసుకొన్న తరువాత ఆనాటి ఏసు మాటలు ఈనాడు శిరోధార్యమైనాయి. అట్లే ఒకనాడు ఖగోళ రహస్యములను చెప్పిన 'గెలీలియో' అనునతనిని ఆనాటి జ్ఞానులన్నవారు చిత్రహింసలపాలు చేశారు. మరి ఈనాడు ఆ గెలీలియో మాటలే ఖగోళశాస్త్రజ్ఞులకు ఆధారమైనాయి. అందువలన మన లెక్కలో జ్ఞానులను పేరుకల్గిన వారు ఇది అసత్యమని

అరచినంత మాత్రమున మీరు తొందరపడక ఆలోచించి చూడండి. అపుడే సత్యము తెలియగలదు.

మేము ప్రకటించిన నాలుగు సూత్రములలో నాల్గవ సూత్రము ప్రకారము చూచినట్లయితే గీతామహత్యము అశాస్త్రీయమని తెలియగలదు. గీత యోగశాస్త్రముకాగా, గీతామహత్యము వరాహపురాణమగుట గమనింపదగిన విషయము. శాస్త్రములకు పురాణములకు ఎంతో తేడా గలదనుటకు నిరూపణగ శాస్త్రమైన గీత **జన్మరాహిత్యమును** తెలుపగా, పురాణమైన గీతామహత్యము గీతపారాయణము వలన ప్రపంచమున్నంత వరకు మానవ జన్మకలుగునని తెల్పినది. గీతామహత్యమందు 13వ శ్లోకమున గీతను ప్రతిదినము ఒక అధ్యాయము చదువుట వలన మన్వంతరము వరకు నరజన్మమును పొంది, భూమి మీద పుట్టుచుందురని గలదు. ఇది గీతకు వ్యతిరేఖమైన మాటకాదా!

పగలంతయూ పాపము చేసి సాయంత్రము గీతను చదివెడువారు, వినెడివారు కొందరున్నారు. ఎందుకనగా! గీతను వినుటవలన చేసుకొన్న పాపమంతయు పుణ్యముగ మారునని గీతామహత్యమున 18వ శ్లోకములో ఉండుట వలన వారు నిర్భయముగా పాపము చేయుచూ, సాయంకాలము దానిని పుణ్యముగా మార్చుకొనుటకు గీతను వినడము చదవడము చేయుచున్నారే గాని అందులోని అర్థమును గ్రహించడము లేదు. గీతలో ఏమి చెప్పారో తెలిసి నడుచుకోమని చెప్పితే అది మాకు అవసరములేదు, అది మాకు సాధ్యము కాదు, దానికంటే గీతామహత్యములో చెప్పినట్లు గీతను వినుచువస్తే పాపము పుణ్యముగా మారునుకదా! ఇదే సులభము కదా! అనుచున్నారు.

భగవద్గీత, పాప పుణ్యరహితుడవై **మోక్షము** పొందమని చెప్పితే, గీతా మహత్యము పాపములను పుణ్యములుగా మార్చుకొమ్మని చెప్పుచున్నది. వాస్తవానికి పాపపుణ్యములు మానవులు సంపాదించినపుడు అవి వాని కర్మచక్రములోని సంచితకర్మలో చేరిపోయి మరుజన్మలలో అనుభవింపవలసి వచ్చును. అట్లుకాక గీతను వినుట వలన పాపము పుణ్యముగ మారుననుట అభూతకల్పనయే గాని సత్యముగాదు. వినుటకు అవకాశముండి కూడా గీతను వినని ఒక వ్యక్తిని కలిసి "ఏమయ్యా! నీవు గీతను కనీసము వినడము కూడ లేదు. మీ ఇంటి ప్రక్క దేవాలయములో ప్రతి దినము గీతను పారాయణము చేయుచున్నారు కదా! వినుటకు మంచి అనుకూలము కదా" అని అడిగితే, ఆయన "నేనేమి పాపములు చేయలేదు. పాపము చేస్తే కదా పుణ్యములుగా మార్చుకొనుటకు గీతను వినాలి. నేను పుణ్యమునే చేయుచున్నాను, కావున గీతను వినవలసిన పనిలేదు" అన్నాడు. మీరెందుకలా అంటున్నారని మేమడుగగా "గీతామహత్యములో వ్రాసిపెట్టారు కదయ్యా! మీకంతమటుకు తెలియదా?" అన్నాడు. ఆ మాట విన్న మేము గీతా మహత్యము ముఖ్యముకాదయ్య గీతయే ముఖ్యమని చెప్పగ, అతను నవ్వి ఇలా అన్నాడు, "గీతా మహత్యములో 20వ శ్లోకము చూడుము. గీతను చదివినప్పటికీ గీతామహత్యము చదవకపోతే ఫలితమే లేదని ఉంది. కావున గీతకంటే గీతామహత్యమే ముఖ్యమని మాకు తెలుస్తున్నది".

ఇలా ఎందరో గీతకంటే గీతామహత్యములో చెప్పిన మాటలనే ఎక్కువగా నమ్మి నడుచుకొనుచున్నారు. అలాంటి మరియొక వ్యక్తితో కలిసి గీతలోని విషయములను అడుగగా అందులోని వివరము మాకు తెలియదన్నాడు. ఇదేమి విచిత్రము గీతను ప్రతిదినము చదువుచున్నారు

కదా! అని అడిగితే “అవునయ్యా! గీతను ప్రతిదినము చదివితే అందులోని విషయములతో మాకు ఏమి పని?” అని అన్నాడు. మరి ఆ విషయములతో పనిలేనిది ఎందుకు గీతను చదువుచున్నారని అడిగితే మోక్షముకొరకని సమాధానము చెప్పాడు. మోక్షమంటే ఏమిటని వివరము తెలిసి దానిని పొందాలంటే గీతలోని ధర్మములు తెలియాలి కదా! అని అడిగితే, అతను నవ్వి కొండనుత్రవ్వి ఎలుకను పట్టినట్లు అంతశ్రమ ఎందుకయ్యా మేము సులభముగా మోక్షము పొంది ఉన్నామన్నాడు. ఏమిటి బ్రతికియున్నట్లే మోక్షమా! దేహముతో ఉన్నపుడే మోక్షము పొందారా! అని అడిగితే “అవునయ్యా! గీతామహత్యములో 19వ శ్లోకము చూడలేదా! గీతను, గీత అర్థమును చదువుట వలన దేహముతో ఉండియే మోక్షము పొంది ఉందురని ఉన్నది కదా! నేను తూచ తప్పక ప్రతి దినము గీతశ్లోకములు తాత్పర్యము చదువుచున్నాను. కావున గీతామహత్యము ప్రకారము నేను ఇపుడు మోక్షములోనే ఉన్నట్లు” అని అన్నాడు. అలా కాదయ్యా మోక్షమంటే శరీరమును వదలి, ఏ శరీరము ధరించక అణువణువున వున్న పరమాత్మ యందు కలిసిపోయేదని మేమంటే, అతను కోపగించుకొని “విష్ణువు చెప్పిన గీతా మహత్యమునే కాదని ఇది మోక్షముకాదంటావా! నీకేమి తెలియదుపో!” అన్నాడు. ఇలా ఎందరో గీతామహత్యములోని మాటలనే నమ్మి అసలైన ధర్మములను వదలి గీతకే వ్యతిరేఖముగా మారిపోయి ఉన్నారు. ఇందులో మొదటి తప్పు గీతా మహత్యమును చెప్పిన వారిదేయగును. వాస్తవానికి చెప్పినవారు ప్రజలను తప్పు దారి పట్టించాలని చెప్పలేదు, మంచియే చేయాలని చెప్పారు. కాని అది ప్రజలయెడల దురదృష్టవశాత్తు తప్పుగా పరిణమించినది.

అదే పద్ధతిలో మరికొందరు పెద్దలు గీత శ్లోకములు చదువుట వలన ప్రపంచ పనులు నెరవేరునని ఆశను కల్పించారు. ఒక్కొక్క శ్లోకము ఒక మంత్రమని ఫలానా శ్లోకమును మంత్రమువలె చదువుట వలన ఫలానా పని నెరవేరునని చెప్పారు. ఈ శ్లోకము చదువుట వలన ఈ రోగముపోవునని, మరియొక శ్లోకము వలన కోర్టులోని వ్యాజ్యమును గెలుచుదురని, అట్లే సంతానమునకొక శ్లోకము, ధనప్రాప్తికొక శ్లోకము పనికివచ్చునని చెప్పినవారు కూడా కలరు. అది చూచిన మేము ప్రపంచ పనులకు కాదయ్యా గీత ఉన్నది, మనము జ్ఞానము తెలుసుకొనే దానికని చెప్పితే, జ్ఞానము అర్జునునికి చెప్పాడు గాని మనకు కాదయ్యా! అంటున్నారు. అర్జునునకు చెప్పినదే మనకు పనికి వస్తుంది. దాని వలన జ్ఞానము తెలిసి మోక్షము పొందవచ్చునని మేమంటే, దానికి జవాబుగ పెద్దలు దీని వలన మోక్షమొస్తుందని చెప్పలేదే! ఈ శ్లోకము చదివితే ఈ పని నెరవేరునని చెప్పారు కదా! ఈ అధ్యాయము చదివితే ఈ ఫలితముంటుందని వ్రాశారు. నాకు ఇపుడు కోర్టులో కేసువున్నది, కావున అది నెరవేరుటకు ఇది సరిపోవునని పెద్దలు చెప్పిన శ్లోకమును ప్రతిదినము పఠించుచున్నానన్నాడు. ఇలా గీతామహత్యము ప్రజలను గీతకు దగ్గర చేసినది కాని గీత యొక్క భావమునకు దూరము చేసినది. గీతకు మహత్యముందని తెలుసుకొన్నవారు శ్లోకములను పారాయణము, పుస్తకమును పూజచేయుచున్నారు తప్ప గీతలోని జ్ఞానమునకు దగ్గర కావడము లేదు. నేటి నుంచి గీతను చదువువారు శ్రీకృష్ణుడు ఆనాడు అర్జునునికి మాత్రమేకాదు, మనకు కూడా చెప్పాడని అందులోని భావము గ్రహించి చదవండి. అంతో ఇంతో జ్ఞానులైనవారు గీతామహత్యమును చదువకుండా గీతలోని విషయములనే చదివి అర్థము చేసుకోవాలి. గీతామహత్యము ప్రకారము ఏవో ప్రపంచ కోర్కెలు

నెరవేరునను ఉద్దేశ్యముతో గీతను చదువకూడదు. ఫలితముల మీద ఆశ లేకుండా చదవాలి. గీతకు, గీతామహత్యమునకు ఎలాంటి సంబంధము లేదని, గీత శాస్త్రబద్ధమైనదని, గీతామహత్యము శాస్త్రముకాదని, అది కేవలము పురాణమని తెలియాలి. ఇట్లు విశదీకరించుకొంటూ పోతే కురుక్షేత్రము ధర్మక్షేత్రమేనా! అను ప్రశ్న కూడ ఉద్భవించుచున్నది. గీత యుద్ధరంగములో మొదలైనది. ఆ యుద్ధము ఎందుకు సంభవించినదో అందరికీ తెలుసు. నిజము చెప్పాలంటే ప్రొద్దుపోక జూదమాడి పెట్టుకున్న యుద్ధమని అందరికి తెలియును. ఆ యుద్ధము కురుక్షేత్రమందు జరిగినది. ఆ కురుక్షేత్రమును ధర్మక్షేత్రమనుట కూడా జరిగినది. వాస్తవానికి కురుక్షేత్రము ధర్మక్షేత్రమేనా? అన్నది ప్రశ్న, దానిని పరికించి చూస్తాము.

ప్రపంచములో మొదటి నుండి బీదవానికొక న్యాయము, ధనికునికి ఒక న్యాయము సహజముగనున్నది. పేదవాడు చిన్న తప్పుచేస్తే వానిని తప్పుడు వానిగా ప్రచారము చేస్తారు. అదే ధనికుడు చేస్తే వానినలా అనక వాడు చేసిన తప్పును కూడా సమర్థిస్తారు. ఒక ఊరిలో ఒక పేదవాడు ఒక స్త్రీతో అక్రమసంబంధము ఏర్పరచుకొంటే వానిని తిట్టిన ప్రజలే, అదే ఊరిలో అదే పనిని ఒక ధనికుడుచేస్తే వాడు మగవాడు ఏమి చేసినా తప్పులేదన్నారు. ఇట్లు అనేక చోట్ల అనేక విధముల తప్పులను ధనికుల ఎడల ఒక విధముగా, పేదల ఎడల మరొక విధముగా మాట్లాడడము జరుగుచున్నది. నాకు తెలిసిన మరొక వ్యక్తి జూదమాడి ఉన్న ఆస్తినంతయూ పోగొట్టుకుంటే అతనిని ఛీ అన్నారు. అట్లన్నవారే ఆస్తిని మరియు భార్యను కూడా జూదములో పెట్టి ఓడిపోయిన ధర్మరాజును ధర్మపరుడన్నారు. ఇదే పేద ధనికులకుండే భేదము చూడండి.

ఆస్తిని, అన్నదమ్ములను, చివరకు భార్యను కూడా కోల్పోయిన ధర్మరాజు తిరిగి తన ఆస్తి కోసము యుద్ధమునకు పూనుకొన్నాడు. ఆ యుద్ధము ఈనాడు పంజాబ్ రాష్ట్రమునందు గల కురుక్షేత్రమందు జరిగినది. ఆ క్షేత్రములో ధర్మము ఈనాడుగాని, ఆనాడుగాని లేదనియే చెప్పవచ్చును. ఎందుకనగా ఈనాడు ఆ స్థలము పెద్దపట్టణముగ ఉన్నది. అన్ని స్థలములలో జరిగినట్లే అక్కడ కూడా మోసములు, కుతంత్రములు, హత్యలు, గలాటలు జరుగుచూనే ఉన్నవి. ఈనాడు సిక్కులు తమకు ప్రత్యేకమైన రాష్ట్రము కావాలని పోరాటము జరిపి ఎందరో హతమయ్యారు. ఆనాడు భూమి కోసమే యుద్ధము జరిగినది. భారత దేశచరిత్రలో ఈనాటికి, ఆనాటికి యుద్ధములో పేరుగాంచి రక్తముతో తడిసిన ఆ భూమిని ధర్మక్షేత్రమనుట సరియైన భావముకాదనియే చెప్పవచ్చును.

కురుక్షేత్రమును ధర్మక్షేత్రమని శ్రీకృష్ణుడు అనలేదు. మధ్యలోని వారన్నారనుకోండి. దానికి ఆ పేరు తగునా, తగదా? అను ప్రశ్నను వేసుకొని యోచించాలి. ముందు ధర్మమంటే ఏమిటో తెలియాలి. ధర్మమంటే ఫలానాయని తెలిసినపుడే అది ధర్మక్షేత్రమా కాదా? అను వివరము మనకు తెలియగలదు. అదియునూ కాక ధర్మయుక్తమైన భగవద్గీతను తెలుసు కొనుటకు ముందు ధర్మములను గూర్చి కొద్దిగ అయిన తెలిసి ఉండాలి. అలాంటపుడే గీతలో ఇవి భగవంతుడు చెప్పిన ధర్మయుక్తమైన వాక్యములని, ఇవి మనుజులు చెప్పిన అధర్మ యుక్తములైన మాటలని గుర్తించుటకు వీలగును.

జడ్జీల మీటింగులో మంత్రిగారు ఉపన్యసిస్తూ న్యాయమును నిర్ణయించి తీర్పు చెప్పు న్యాయమూర్తులను ధర్మపరులని వర్ణిస్తూ, మీరు

ధర్మము ప్రకారము తీర్పులు చెప్పుచూ ధర్మమును కాపాడవలసినది మీ చేతులలో ఉన్నదని, ఏ ప్రలోభములకు లొంగకుండా ధర్మమును నిర్వర్తించా లన్నాడు. ఇక్కడ మంత్రిగారు న్యాయమును, ధర్మమును రెండిటినీ కలిపేసి న్యాయమూర్తులను ధర్మమూర్తులు అన్నారు. అలాగే చాలామంది ప్రజలు కూడా న్యాయము, ధర్మము ఒకటేనని తలచి న్యాయమని చెప్పు సందర్భము లలో ధర్మమను పదము వాడుచున్నారు. ఇది ప్రజల పొరపాటైతే ఇక స్వాములైన వారు జ్ఞానము, నీతి రెండూ ఒకటేనని తలచి, వారు జ్ఞానము చెప్పవలసిన సందర్భములలో నీతిని చెప్పుచున్నారు. ఇట్లు ప్రజలకు న్యాయ ధర్మముల వ్యత్యాసము తెలియక పోగా, జ్ఞానము, నీతి వ్యత్యాసములు స్వాములకు కూడా తెలియకుండ పోయినవి.

నీతి, న్యాయములు ఒక జాతి కాగా, జ్ఞాన, ధర్మములు మరియొక జాతి అగును. నీతి, న్యాయము ప్రపంచ సంబంధము కాగా, జ్ఞాన, ధర్మములు పరమాత్మ సంబంధమగును. **నీతి న్యాయయుక్తమైతే, జ్ఞానము ధర్మయుక్త మగును. నీతిని ఆచరిస్తే న్యాయమగును,** అవినీతిని ఆచరిస్తే అన్యాయ మగును. అట్లే **జ్ఞానమునాచరిస్తే ధర్మమగును.** అజ్ఞానమునాచరిస్తే అధర్మమగును. నీతి న్యాయములాచరించడమును బట్టి పుణ్యము, అవినీతి అన్యాయముల ఆచరణను బట్టి పాపము వచ్చుచుండును. అట్లే జ్ఞానధర్మము లను బట్టి పాపపుణ్యములనబడు కర్మ నశించిపోవడము జరుగుచుండును.

నీతి, ప్రపంచమున మానవుని ప్రవర్తనను సూచించి సత్ప్రవర్తునిగా జేయును. మానవుని ప్రవర్తన మీదనే న్యాయాన్యాయములు ఆధారపడి ఉండును. ప్రవర్తన సరియైనపుడు న్యాయమని, ప్రవర్తన సరికానపుడు అన్యాయమని నిర్ణయింపవలసి ఉండును. అట్లే జ్ఞానము ఆధ్యాత్మికముగ

మానవుని కట్టుబాట్లను సూచించి సత్పురుషునిగ (యోగిగ) మార్చును. జ్ఞానమును ఆచరించడము మీదనే ధర్మాధర్మములు ఆధారపడియుండును. మానవుని బాహ్యాచరణకు సంబంధించినది న్యాయము కాగా, అంతర్ భావముల మీద ఆధారపడినది ధర్మము. అంతర్ ఆచరణమున ధర్మము బాహ్యములో అవినీతి, అన్యాయముగా కనిపించవచ్చును. అందువలన ధర్మములివియని చెప్పిన శ్రీకృష్ణుడు కూడా బాహ్య ప్రపంచములో కొందరికి అసత్యపరుడుగా అక్రమాలు చేసినవాడుగా కనిపించాడు.

వాస్తవానికి నీతి న్యాయమిదియని, జ్ఞాన ధర్మములివియని తెలిస్తే గాని ఎదుటి వానిని పూర్తిగా గుర్తించలేము. నీతి న్యాయము తెలిసినంత మాత్రమున, ప్రపంచ మానవుల స్థాయిని గుర్తించి చెప్పవచ్చును. కానీ యోగమార్గములో ఎవరెంతటివారో చెప్పలేము. భూమి మీద మానవులు నీతి న్యాయమును గుర్తించగలరేమో గాని, జ్ఞాన ధర్మములను గుర్తించుట చాలా కష్టము. అందువలన నేటి కాలములో చాలామంది స్వాములు కూడా జ్ఞానధర్మములివియని గుర్తించలేకపోయారు. జ్ఞానమనుకొని నీతిని పట్టుకొని వ్రేలాడుచున్నారు. ప్రజలకు పుణ్యమొచ్చు పనులనే బోధిస్తూ అదే జ్ఞానమాచరణ అనుకొంటున్నారు. పాపపుణ్యములు నశింపజేయు జ్ఞానమును తెలుపలేక పోవుచున్నారు. అందువలన చాలామంది నీతినే జ్ఞానమని, న్యాయమునే ధర్మమని తలచుచున్నారు. కోర్టులో గల న్యాయమూర్తులను ధర్మమూర్తులని, వారి ఆసనములను ధర్మాసనములని అనడము కూడా వింటున్నాము.

ఎన్నో పుణ్యములు చేయుచున్న మానవుడు వాటిని ధార్మిక కార్యములు చేస్తున్నట్లు చెప్పుచున్నాడంటే ధర్మమనునది ప్రత్యేకమైనదని

తెలియక పోవడమే కారణము. అంతేకాక నీతి కార్యమైన దానము చేయు ప్రతి సందర్భములోను ధర్మము చేయుచున్నాననడము కూడా గ్రహించ వచ్చును. ఒక దేవాలయములో ఫ్యానును బిగించి ఒకడు దానము చేశాడనుకొందాము. అక్కడ ఫ్యాను మీద ఫలానా వారి ధర్మమని దానము చేసిన వారి పేరును వ్రాసియుందురు. ఫలానా వారి దానమని మాత్రము వుండదు. అతను చేసినది దానమేయైనప్పటికీ ధర్మమని వ్రాయుటలో అర్థమే లేదు. ఇట్లు తెలియనితనము అందరిలో వ్యాపించి చివరకు భిక్షమడుగువాడు కూడా దానము చేయండి అనక ధర్మము చేయండి అనడము చూస్తూనే ఉన్నాము. ఈ పరిస్థితిని బట్టి చూస్తే ధనికులను మొదలుకొని భిక్షగాని వరకు ధర్మమంటే ఏమిటో తెలియక పోయినదని అర్థమగుచున్నది. స్వాములు సహితము పుణ్యము వచ్చు మెత్తని నీతి మాటలే చెప్పుచున్నారంటే ధర్మమునకు భూమి మీద గుర్తింపులేదని అర్థమగుచున్నది.

ఇలా ధర్మాధర్మముల వివరము ప్రకారము చూస్తే కురుక్షేత్రము ధర్మక్షేత్రమేమాత్రము కాదు. అవినీతి అన్యాయములకు ఆలవాలమైన మనుజుల మధ్య జరిగిన పోరాట స్థలమును ధర్మక్షేత్రమనడము సమంజసము కాదు. ఆనాడు కౌరవ పాండవులు నీతిని ఉల్లంఘించి, సంగ్రామమున యుద్ధపు కట్టుబాట్లను అతిక్రమించి, మోసముతో ఒకరి నొకరు చంపుకొని రక్తసిక్తమై చరిత్రకెక్కిన స్థలము ధర్మక్షేత్రమా? అలా అది ధర్మక్షేత్రమైతే, పౌరుషమే ఊపిరిగా ముఠాకక్షలతో పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని రాయలసీమ జిల్లాలు కూడా ధర్మక్షేత్రములే అగును.

ఆచరణ యోగ్యమైనది ధర్మము, అది కదలిక కల్గిన మానవులు మాత్రమే ఆచరించుటకు ఉపయోగపడును. అందువలన ధర్మపరుడు

అధర్మపరుడని మనుషులను పిలువవచ్చును. కాని చైతన్యములేని భూమికి ధర్మక్షేత్రమని పేరుపెట్టడములో అర్థము లేదు. సైన్సు ప్రకారము ఒక్కొక్క వస్తువుకు ఒక్కొక్క ధర్మము గలదు. అట్లే బ్రహ్మవిద్యను తెలుపు యోగశాస్త్రము ప్రకారము దైవమునకు కూడా ధర్మము గలదు. దైవధర్మమును ఆచరించి నపుడు మానవుడు కూడా దైవముగ మారిపోవును. మానవుడు పరమాత్మ నుండి బయటికి వచ్చిన జీవాత్మ. జీవాత్మ తన పూర్వపు ధర్మమైన పరమాత్మ ధర్మమును అనగ తన స్వధర్మమును ఆచరించిన ఎడల మరలా పరమాత్మ స్థాయిలో చేరిపోగలడు. గాలి నీరు వేరు వేరైనప్పటికి గాలినుండే నీరు పుట్టినది. కావున నీరు తిరిగి గాలిగా మారిపోగలదు. **నీరు గాలిగా మారుటకు ప్రయోగమవసరము. అట్లే జీవాత్మ పరమాత్మగ మారుటకు యోగమవసరము. ఏ ప్రయోగము ద్వారా నీరు గాలిగా మారునో ఆ విధానమును శాస్త్రవేత్తలు తెల్పినట్లు, ఏ యోగము ద్వారా జీవాత్మ పరమాత్మగా మారగలదో ఆ విధానమును భగవంతుడైన శ్రీకృష్ణుడు తెల్పాడు.** ప్రయోగములో ఏ పద్ధతులు అనుసరించాలో శాస్త్రవేత్తలు తెల్పినట్లు యోగములో ఏ పద్ధతులు అనుసరించాలో శ్రీకృష్ణుడు తెల్పాడు. ఆ పద్ధతులే గీతలో గలవు. నీరు గాలిగా మారుట శాస్త్రబద్దమైన విషయము. అట్లే జీవాత్మ పరమాత్మగ మారుట కూడ శాస్త్రబద్దమైన విషయము.

కౌరవులకు, పాండవులకు మధ్య జరిగిన యుద్ధములో శ్రీకృష్ణుడు రథసారథ్యము వహించాడు. యుద్ధప్రారంభములో అర్జునుడు మోహగుణము చేత అక్కడున్న వారందరూ తనవారని, వారిని చంపుట చేత పాపము కూడా వచ్చునని, చింతించి నిశ్చేష్టుడు కాగా అపుడు శ్రీకృష్ణుడు మాట్లాడుచూ యుద్ధము చేయకపోతే మొదట, వారు నిన్ను పౌరుషము లేనివానిగా

లెక్కింతురని, యుద్ధము చేసి వీరుడవనిపించుకోమని, ప్రపంచ సంబంధ వచనములే చెప్పగ అర్జునుడు యుద్ధము చేయుటకు ఉత్సాహములేదని, ఏమీ తోచని స్థితిలో ఉన్నానని, నన్ను శిష్యునిగ తలచి నీవు శాసించి ఏమి చేయాలో చెప్పమని అడిగినపుడు శ్రీకృష్ణుడు తన గీతను మొదలు పెట్టిచెప్పాడు. ఏ వస్తువైన అవసరమైనపుడు లభిస్తే దానికి విలువ ఉంటుంది. అవసరములేనపుడు ఆ వస్తువును అంతగా లెక్కించము. అలాగే అర్జునునికి అవసరమైనపుడు గీతను చెప్పుటవలన దానికి విలువ ఉంటుంది. అలా అవసరము లేనపుడు చెప్పితే గుడాకేశుడు (నిద్రను జయించినవాడు) అని పేరుగాంచిన అర్జునుడు కూడా ఆవులించి నిద్రపోగలడని తలచిన శ్రీకృష్ణుడు తన జ్ఞానమును అర్జునుడు అడుగువరకు చెప్పలేదు. అలాగే ఈనాటి మానవుడు కూడా తనకు జ్ఞానము అవసరమని తెలియనంత వరకు గీతను గూర్చి చెప్పిన తెలియలేదు. ఎప్పుడో ఒకప్పుడు అర్జునునికి కల్గిన అనుభూతివలె మనకు పాపభీతి ఏర్పడినపుడు అర్జునునికి అవసరమైన గీతయే మనకు కూడా అవసరమగును. పాపభీతి ఇప్పటి మానవునికి ఎక్కడా కనిపించడము లేదు. అందువలన శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడన్నది వీరికి అవసరములేకున్నది. నేటి మానవునికి కష్టభీతి తప్ప పాపభీతిలేదు. కష్టములెలా పోతాయను ఆలోచన తప్ప, కష్టములకు కారణమైన పాపమెలా పోతుందని యోచించడము లేదు. కష్టములకు కారణమైన పాపమును గూర్చి యోచించిక కేవలము కష్టనివారణ ఉపాయములే వెదుకుచున్నాడు. అలాంటి సమయములో దారి చూపి ఇది మీకష్టములకు కారణమని తెలియజేయాల్సిన వారు గురువులు. నేటి కాలములో గురువులు కూడా జ్ఞానమను అగ్ని చేత పాపకర్మలు కాలిపోవునని, అపుడు కష్టముల నుండి

బయటపడగలరని చెప్పక, కష్టనివారణకు ఈ ప్రదక్షిణలు చేయమనో, ఈ యజ్ఞములు చేయమనో, దానములు చేయమనో లేక పూజలు చేయమనో చెప్పుచున్నారు. దాని వలన తాత్కాలిక కష్టనివారణ కోసమే మానవుడు మ్రొక్కడమో లేక యజ్ఞయాగాది దానములు చేయడమో జరుగుచున్నది. అలాంటపుడు గీత యొక్క ఆవశ్యకత ఎంతటిదని తెలియకపోయినది. ఒకవేళ ఎక్కడైనా గీతను చదవడముంటే అది కూడా ఫలానా లాభము వచ్చునను ఉద్దేశ్యముతోనే చదువుచున్నారు తప్ప దీనివలన జ్ఞానమెంతో తెలియునని, జ్ఞానము వలన కర్మ నుండి బయటపడి ముక్తి పొందవచ్చునను ఉద్దేశ్యముతో చదువడము లేదు. ఒకరకముగ చెప్పాలంటే గీత కొన్ని గ్రామములలో ఎక్కువగా ప్రచారములోనికి వచ్చినది. గీతామందిరములు కట్టించుకొని అక్కడ గీతను పెట్టుకొన్నారు. అటువంటి చోట కూడ గీతాశ్రవణమని వినేదానికి పోవుచున్నారు తప్ప, అందులో సారాంశమేమని గ్రహించడానికి పోవడము లేదు.

ఇటువంటి కాలములో కూడా గీత అంటే ఏమిటి? గీతాసారాంశము ఏమిటని యోచించు వారు కూడా అక్కడక్కడ గలరు. అటువంటి వారికి ఇంతవరకున్న గీత భావములలో ఎన్నో లోపములు కనిపించగా వాటి నిజస్వరూపమేమిటని అన్వేషిస్తున్నారు. అలా గీత నిజస్వరూపమేమిటో తెలుసుకోవాలను తపన కల్గిన వారున్నారని, వారి కోసమే ఈ గీత బయల్పడు చున్నదని, అటువంటి వారికి ఎన్నో తెలియని రహస్యములను తెలియజేస్తూ **త్రైత సిద్ధాంత భగవద్గీత** ముందుకు సాగిపోగలదని భావిస్తున్నాము.

మానవ శరీరములో పేరుగాంచిన గుణములు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములనునవి ఉన్నవి. కామమనగ ఆశ, క్రోధమనగ

కోపము, లోభమనగ పిసినారి తనము, మోహమనగ నాది నావారను భావము, మదమనగ గర్వము, మత్సరమనగ అసూయ అని చెప్పుకోవచ్చును. అలాంటి గుణముల చేత సర్వమానవులు కదిలింపబడి పనులు చేయు చుందురు. భూమి మీద ఏ జీవరాసియైనప్పటికీ గుణముల వలననే కదలి కార్యములు చేయుచున్నవి. ఈ పద్ధతి ప్రకారము అర్జునుడు యుద్ధము చేయననుకొనుటకు కారణమైన గుణము మోహగుణము. మొదట ఆశ, కోపము యుద్ధమునకు ప్రేరేపింపగా తర్వాత మోహగుణము వలన వీరు నావారు వీరినెట్లు చంపగలననుకొన్నాడు. ఈ విధముగ గుణముల మధ్య అశాంతి ప్రతి జీవునికి ఏర్పడుచున్నది. అర్జునునకేర్పడిన మోహగుణమును, బుద్ధి యోచించి వీరిని చంపుట వలన పాపమొచ్చునని సంకల్పము పుట్టించగా అదే అదునని శ్రీకృష్ణుడు గీతను చెప్పాడు. అర్జునునికేర్పడినట్లు గుణముల మధ్య మానవునికి అశాంతి ఏర్పడి పాపమను భావమొచ్చినప్పటికీ శ్రీకృష్ణునిలాగా వెంటనే చెప్పు గురువు లేనందున మానవుడు వివరము తెలియక అశాంతిలోనే మునిగిపోవుచున్నాడు. అర్జునునికి కల్గినట్లు ప్రతి మానవునికి గుణముల వలన బాధకల్గుచునే ఉన్నది. ఒక గుణమొక వైపుకు లాగితే మరియొక గుణము ఇంకొక ప్రక్క లాగుచుండును. గుణముల మధ్య చిక్కి నలుగుచున్న మానవునికి అశాంతి కలదు. కావున శ్రీకృష్ణుని గీత అర్జునునికొక్కనికే కాక గుణములున్న జీవరాసులందరికీ అవసరమే. శ్రీకృష్ణుడు చెప్పినది అర్జునునకేనని తలచవద్దండి. గుణ ప్రభావములో చిక్కిన అందరికి వర్తించునదిగా తలచి, ప్రతి ఒక్కరు గీత తన నిమిత్తమే చెప్పారని తలచి చదవాలి. ఇపుడు ఇక్కడ వ్రాసిన గీత అర్జునునికేననుకోక శ్రీకృష్ణుడు నీకే చెప్పుచున్నాడను భావముతో **శ్రద్ధగా** చదవండి.

భగవద్గీత శ్రీ భగవానువాచతో మొదలైనది. శ్రీకృష్ణుడు పల్కిన పలుకులను భగవానువాచ అనడమెందుకు? శ్రీకృష్ణ ఉవాచ అని ఎందుకన లేదను సంశయము కొందరికుండవచ్చును. దానికి మా సమాధానము ఏమనగా! శ్రీకృష్ణుడు అందరిలాంటి మానవుడు కాదు. అతను అందరిలాగ జన్మించలేదు. ఈ ప్రపంచమంతయూ ఏ శక్తి ఆధారముతో నిలచి ఉన్నదో, ఆకాశములో సూర్య, చంద్ర, నక్షత్ర గోళములు ఏ శక్తి ఆధారముతో తమ గమ్యములు తప్పక తేలియాడుచున్నవో, అణువణువునా ఏ శక్తి దైవముగ నిలచి అధిపతిగనున్నదో, భూమి మీద గల అన్నిమతములకు ఏ శక్తి దేవునిగ ఉన్నదో ఆ శక్తియే ఒక మానవునిగ వచ్చిన జన్మ శ్రీకృష్ణునిది! శ్రీకృష్ణుడు భగము నుండి పుట్టినవాడు కనుక భగవంతుడను పేరువచ్చినది. భగమనగ స్త్రీయొక్క యోని భాగమని అర్థము. అలాంటపుడు మనము కూడా తల్లి భగము నుండియే పుట్టాము కదా! మనమంతా భగవంతులమేనా? అను ప్రశ్నరాగలదు. ఇక్కడున్న అందరికీ తెలియని సత్యమేమిటంటే **మనమందరము భగము నుండి పుట్టలేదు.** ఈ మాట చాలామందికి ఆశ్చర్యమును కలుగజేయును. ఇందులో సత్యము తెలిస్తే ఆశ్చర్యపడ వలసినదేమీ లేదు. భగము నుండి మన శరీరములు పుట్టినవి, కాని జీవాత్మలమైన మనము పుట్టలేదు. శిశు శరీరము భగము నుంచి బయటికి వచ్చిన తర్వాత కొంతసేపటికి అనగా ఐదు నిమిషములకో, పది నిమిషము లకో, అరగంటకో, లేక గంటకో ఎక్కడో శరీరమును వదలిన మనము శిశు శరీరములో చేరి అరచుచున్నాము. ఒకచోట మరణించిన జీవుడు గుణములు, పాపపుణ్యములతో కూడివచ్చి నిర్ణయింపబడి సిద్ధముగ బయటికి వచ్చియున్న క్రొత్త శరీరములో ప్రవేశిస్తున్నాడు. సర్వవ్యాపియైన పరమాత్మ

మనమాదిరి ఒకచోట మరణించి మరియొక చోటికి పోనవసరము లేదు. ఆయన శరీరము ధరించి మాట్లాడి ధర్మములు తెలియజేయాలనుకొన్నపుడు స్త్రీ శరీరములోను, గర్భమందు, గర్భస్థ శిశువునందు, సర్వము వ్యాపించి ఉన్నాడు కనుక శిశుశరీరముతో సజీవముగా పుట్టుచున్నాడు. అందువలన ఆయన ఒక్కడే భగవంతుడగును. సర్వవ్యాపి, సర్వము తానైనవాడు మరియొక దాని ప్రమేయము లేకుండా పుట్టగలడు. "స్వయంభు" అయిన పరమాత్మ పుట్టవలసి వచ్చినపుడు శిశుశరీరము తయారగుటకు పురుష వీర్యకణములతో కూడా పనిలేదు. కనుక సర్వవ్యాపియైన వాడు కన్యగర్భము నుండియైనా పుట్టిరాగలడు. ఖుద్ అనగా తనకు తానుగ పుట్టువాడు **ఖుదా** అగును. ఖుదాయైన పరమాత్మ సజీవముగ పుట్టిన శరీరమునకు శ్రీకృష్ణ అను పేరు పెట్టారు. కావున శ్రీకృష్ణుడు భగవంతుడు, ఆయన చెప్పినదే భగవద్గీత.

ధర్మములంటే ఏమిటో తెలియకుండాపోయి,అధర్మములు మానవు లందు ఎక్కువైనప్పుడు ఉద్భవించి, ధర్మముల గూర్చి తెలియజేస్తానని గీతయందు భగవంతుడు తెల్పాడు. ఆ మాట ప్రకారము ద్వాపరయుగ అంత్యములో భగవంతుడు పుట్టాడంటే అపుడు ధర్మములకు ముప్పు ఏర్పడి అధర్మములు చెలరేగి ఉన్నవన్నమాట. ఇక్కడ కొందరికి ఒక అనుమానము రావచ్చును. ద్వాపరయుగ అంత్యములో వ్యాసుడు, భీష్ముడు, మొదలైన ఎందరో గొప్ప వారుండెడి వారు గదా! ఆ సమయములోనే ధర్మములకు ముప్పు ఏర్పడినదా? అన్నది ప్రశ్న. దానికి జవాబు ఏమనగా! ఆనాడు తపస్సులు, యజ్ఞయాగాదులు, వ్రతక్రతువులు ఎక్కువగా ఉండెడివి. వాస్తవిక ధర్మములు తెలియని కారణమున ఆనాటి ప్రజలలో భక్తియనునది ఉన్నప్పటికీ అది బాహ్య దేవతారాధనల మీద ఉండెడిది. అంతర్ముఖ

ఆధ్యాత్మికము మీద ఏమాత్రము లేకుండెడిది. ఎందరో ఋషులున్ననూ వారంతయూ దేవతల మీద దృష్టినుంచి తామేదో పొందవలెనను తపన తప్ప, యోగమేమిటో తెలియకుండిరి. ఎంతటి గొప్ప ఋషులైనా పుణ్య మొచ్చు సత్కార్యములు తప్ప పుణ్యమంటని కార్యవిధానము తెలియకుండిరి. నీతి తప్ప జ్ఞానము తెలియని ఆ కాలములో, న్యాయము తప్ప, ధర్మము తెలియని అటువంటి సమయములో భగవంతుడు ఉద్భవించాడు. ఆ భగవంతుడు చెప్పినదే భగవద్గీత. గీత భగవంతుని ద్వారా బోధింపబడినది. భగవంతుడు గీతను శాశ్వతముగా వుండునట్లు గీచిపోయినప్పటికీ ఆ హద్దులోని ఆధ్మాత్మిక రూపమును, అజ్ఞానమను గ్రుడ్డితనముతో మానవుడు సరిగా చూడలేక పోయాడు. ఇవి ధర్మములని గుర్తించలేక పోయాడు. ఇది ఆధ్యాత్మికమని బోధించుటకు మానవులైన కొందరు గురువులుగా బయలుదేరినప్పటికీ, వారియందు మాయ తిష్ఠవేసి ఆధ్యాత్మికమునే బోధించునట్లు భ్రమింపజేసి, వారిచేత అధర్మములనే బోధింపచేసింది. పరమాత్మ చేత సృష్టింపబడిన మాయ, పరమాత్మకు వ్యతిరిక్తముగా బోధించు నట్లు మరియు వర్తించునట్లు చేయుట దాని కర్తవ్యము. కావున మానవుల శరీరములలో గుణములందు ఇమిడియుండి, ఎవరూ గుర్తించలేనట్లున్న మాయ మానవులను సులభముగా తనవైపు నడిపించుకొనుచున్నది. ఎందరో గురువులను సహితము భ్రమింప జేసి, పరమాత్మ యొక్క విధానమును గాని, పరమాత్మ ధర్మములను గాని, గుర్తించకుండునట్లు చేసి, వారు చేయుచున్నది మరియు వారు చెప్పుచున్నది పరమాత్మ జ్ఞానమేనన్నట్లు తలపింపజేయుచున్నది. అందువలన ఎందరో మహానుభావులు కూడా ఆధ్యాత్మికములో పరమాత్మ చెప్పినట్లుకాక, కొద్దిగ ప్రక్క మార్గములో పోయారనియే చెప్పవచ్చును.

తెలిసినవారు కూడా ముఖ్యమైన ధర్మములవద్ద పొరబడునట్లు మాయ చేసినది. ప్రజలకు జ్ఞానమును బోధించు బోధకుల చేతనే ప్రక్క దారిని బోధించునట్లు చేయుచున్నది. ఉదాహరణకు ఒక విషయమును చూస్తాము. ఒక సినిమా శతదినోత్సవ సభలో ఒక స్వామి ఉపన్యసిస్తూ, డైరెక్టరు గొప్పపని చేశాడని చెప్పుచూ, "ఈ సినిమా దర్శకుడు ఒక గొప్ప యోగియై ఎంతో తపస్సు చేసి చిత్రమును తయారు చేశాడు. ఈ సినిమాపట్ల ఆయన చేసిన తపస్సుకు మెచ్చుకోవలసిందే" అన్నారు. ఇక్కడ సినిమా దర్శకుడుపడిన శ్రమను తపస్సుగ పోల్చి చెప్పడమే కాక అతనినే యోగి అనడము కూడా జరిగినది. దీనిని బట్టి చూస్తే ఆయన ఉపన్యాసములో యోగి, తపస్వి ఇద్దరూ ఒకరేనని తెలియుచున్నది. ఇది ఒక సంఘటనకాగా మరియొక విషయమును చూస్తాము. ఒక స్వామిని ఒక పట్టణమునకు అక్కడి ప్రజలు ఆహ్వానించారు. ముందుగానే ఆ విషయమును ప్రజలకు తెలియజేయుటకు, అందరిని స్వామిగారి దర్శనార్థము రమ్మని చెప్పుటకు ఒక ఆహ్వాన పత్రికను అచ్చువేయించి పంచిపెట్టారు. ఆ ఆహ్వానపత్రికను అచ్చువేసిన వారు ఆధ్యాత్మికవిద్యను బాగా తెలిసినవారే. వారు అచ్చు వేయించిన పత్రికలో సమాచారము ఈ విధముగ గలదు. "ద్వాదశ సంవత్సరములు రుద్ర భూమినందు తపమాచరించి యోగిగ మారిన శ్రీశ్రీశ్రీ బాలభారతి యోగి గారు మన పట్టణమునకు విచ్చేయుచున్నారు. భక్తులందరూ విచ్చేసి దర్శనము చేసుకోవలసిందని కోరుచున్నాము" అని వ్రాశారు. ఇక్కడ కూడా పండ్రెండు సంవత్సరములు స్మశానములో తపస్సు చేసిన తపస్విని యోగి అన్నారు. "తపము చేసి యోగిగ మారిన" అన్నారు. ఈ విషయమును వ్రాసిన వారు గొప్ప తత్త్వవేత్తలే అయినప్పటికీ తపస్సుకు

యోగమునకు భేదము తెలియలేకపోయారు. తపము చేసిన వానిని యోగిగ, యోగము చేసిన వానిని తపస్విగ చెప్పుకొనుట వలన భగవద్గీతలో దేవుడు చెప్పిన ధర్మములకే ముప్పు ఏర్పడగలదు. ధర్మములకు గ్లాని ఏర్పడినదని ధర్మములను కాపాడుట కొరకు దేవుడే దిగివచ్చి **"తపస్విభ్యోధికో యోగీ"** అని చెప్పినప్పటికీ, యోగమునకున్న గొప్పతనమును తెలియక తపస్వికులను, యోగులను ఒకటే అనుకోవడము పొరపాటు కాదా! దేవుడు చెప్పిన ధర్మమునకు వ్యతిరేఖముగ చెప్పినవారము కాదా! దేవుని ధర్మమునకు ముప్పు కల్గించినవారమై, దేవుని మాటకు విలువ లేకుండా చేసిన వారమగుదుము కదా!

ఎంతో చిన్న జ్ఞానమును కూడ గ్రహించలేక, ఎంతో పెద్ద స్వాములు కూడా పొరబడడము విచిత్రముగ నున్నది కదా! ఇప్పటికి కూడా నూటికి తొంభైమందికి తపస్సు వేరు, యోగమువేరని తెలియక పోవడము విచిత్రముగానే ఉన్నది. చాలా పురాణములలో తపస్సును, యోగమును రెండిటిని ఒకటిగానే చెప్పుకొన్నారు. ఒక మహర్షి అడవిలో కూర్చొని తపస్సు చేయుచుండగా అతని యోగదీక్షకుమెచ్చి ఇంద్రుడు ప్రత్యక్షమయ్యాడని ఒక పుస్తకములో వ్రాసియున్నది. అలాగే ఒక రాజు యోగము చేయుచుండగ అతని తపస్సుకుమెచ్చి బ్రహ్మదేవుడే ప్రత్యక్షమయ్యాడని మరొక పుస్తకములో వ్రాశారు. ఈ వ్రాతలుగాని, కొందరి బోధలుగాని భగవద్గీతలోని ఆత్మసంయమ యోగము 46వ శ్లోకములో **"తపస్వి భ్యోధికో యోగీ"** అను మాటకు వ్యతిరిక్త ధోరణిలో గలవు. మాయ జ్ఞానులను కూడా దేవుని మాటకు వ్యతిరేఖులుగా చేయగలదు. అందువలన శాస్త్రమును ఆధారము చేసుకొని జ్ఞానమార్గములోనే నడువవలెను. అట్లు కాకపోతే దారి తప్పు ప్రమాదము గలదు.

నేటి కాలములో ఎందరో గురువులుగా పేరుగాంచినవారున్నారు. వారిలో స్వచ్ఛమైన జ్ఞాన వివరములుకాక పురాణ ఇతిహాసములైన భారత భాగవత, రామాయణ కథలను చెప్పుకొను గురువులను వదిలివేసి, ఆత్మ వివరమును తెలుపునట్టి జగత్ గురువులను సహితము చూచిన ఎడల వారియందు కూడా కొంత మాయ పనిచేసినదనియే చెప్పవచ్చును. ఉదాహరణకు అద్వైత సిద్ధాంతమును ప్రచారము చేసినవారున్నారు. మరియు ద్వైత సిద్ధాంతమును ప్రచారము చేసిన వారు కూడా ఉన్నారు. పీఠాధిపతులై గొప్ప గురువులమని పేరుగాంచిన వారే ఒకరి సిద్ధాంతమును మరొకరు ఒప్పుకోక ద్వైతము సరియైనదికాదని అద్వైతులు, అద్వైతము సరియైనదికాదని ద్వైతుల యొక్క వాదన. ఆలోచించి చూచినట్లయితే ఒకరిది సరియైన సిద్ధాంతమైతే మరియొకరిది తప్పు సిద్ధాంతమగును కదా! అందువలన సిద్ధాంతములనే బయల్పరచిన గురువుల వద్ద కూడా మాయ పని చేసినదనియే చెప్పవచ్చును.

సిద్ధాంతమనునది ఎప్పటికీ మారునది కాకుండాలి, మరియు అసత్యమైనది కాకుండాలి. ఇంకనూ వివరము చెప్పుకుంటే సిద్ధి అనగా ప్రాప్తించునది, సిద్ధించునది అనగా అనుభవానికి వచ్చునదని అర్థము. అనుభవానికి వచ్చు విషయము తెల్పువాడు సిద్ధాంతియగును. శాసనము లతో కూడుకొన్నది శాస్త్రము. శాసనము సిద్ధాంతము రెండూ ఒకటే. శాస్త్రము తెలుపువాడు శాస్త్రియని, సిద్ధాంతములను తెల్పువాడు సిద్ధాంతియనీ పూర్వమనెడివారు. చిన్న చిన్న శాసనములతో కూడుకొన్నదే ఒక సిద్ధాంతమగును. దీనిప్రకారము అన్ని విద్యలకంటే గొప్ప విద్యయైన ఆధ్యాత్మికము శాసనపరమైన సిద్ధాంతరూపముగా ఉండాలి. అలాగే జగత్

గురువులుగా పేరుగాంచిన శంకరాచార్యులవారు అద్వైత సిద్ధాంతమును, మధ్వాచార్యుల వారు ద్వైత సిద్ధాంతమును ప్రచారము చేశారు. ఇవి ఒకదానికి ఒకటి భిన్నముగా ఉండుట వలన ఏది సత్యము, ఏది అసత్యమని పరికించి చూడవలసియున్నది. వాటి వ్యత్యాసములు వాటిలోని సత్యా సత్యములు తెలుసుకొనుటకు ప్రమాణముగ పెట్టుకొని చూడవలసినది భగవంతుడు చెప్పిన భగవద్గీతయే.

బ్రహ్మవిద్యకు ప్రమాణ గ్రంథమైన భగవద్గీత నూటికి నూరు పాల్లు శాస్త్రబద్ధమైన సిద్ధాంతములతో కూడుకొని ఉన్నది. పరమాత్మ స్వయముగా తెల్పిన భగవద్గీత ప్రకారము చూచిన ఎడల పరమాత్మ, జీవాత్మలను రెండూ లేవని పరమాత్మ ఒక్కటే గలదను అద్వైతము, జీవాత్మ పరమాత్మలు రెండు ఉన్నాయను ద్వైతము, రెండునూ గీతకు కొద్దిగ ప్రక్కమార్గములో ఉన్నాయని తెలియుచున్నది. అనగా పూర్తి సరియైన సిద్ధాంతములుకావని అర్థమగు చున్నది. గీతను ప్రమాణముగ పెట్టుకొని చూచినట్లయితే మానవ మాత్రులైన గురువులు చెప్పిన ద్వైత, అద్వైత సిద్ధాంతములు రెండునూ హేతుబద్ధముగా లేవు. ద్వైత సిద్ధాంతమును పరిశీలించి చూచినట్లయితే భూమి మీద వేర్లు లేకుండా చెట్టున్నదనుట ఎంత సత్యమో అంతే సత్యముగ నున్నట్లు తెలియుచున్నది. అట్లే అద్వైత సిద్ధాంతమును పరిశీలించితే భూమి, వేర్లు రెండూ లేకుండానే చెట్టున్నదనుట ఎంత సత్యమో అంతే సత్యమగును. అనగా రెండు సిద్ధాంతములు అశాస్త్రీయముగనున్నవని, హేతుబద్ధముగ లేవని తెలియుచున్నది. *ఈ రెండు సిద్ధాంతములు అశాస్త్రీయము, అహేతుక మనుటకు గీతలోని పురుషోత్తమప్రాప్తి యోగమందు గల 16,17వ శ్లోకములే ఆధారము. ఈ రెండు శ్లోకములు ద్వైత అద్వైత సిద్ధాంతముల రెండిటినీ*

ఒక్క వేటుతో కొట్టిపారవేయుచున్నవి. ఈ రెండు శ్లోకములే అసలైన ఆధ్యాత్మిక సిద్ధాంతమైన **త్రైత సిద్ధాంతమును** బోధిస్తున్నవి. ఈ రెండు శ్లోకములే కాక గీత యొక్క సారాంశమంతయూ త్రైతము మీదనే బోధింపబడి యున్నది. కలియుగములో ద్వైత, అద్వైత సిద్ధాంతములు బయటికి రాగా, ద్వాపరయుగ అంత్యములోనే త్రైత సిద్ధాంతము భగవంతుని చేత బోధింపబడి ఉన్నది. అయినప్పటికీ మాయా ప్రభావము చేత త్రైతము అర్థము కాకపోయినది. మాయా ప్రభావము చేతనే ద్వైత, అద్వైతములు బయల్పడినవి. ఇప్పటికి ద్వైత, అద్వైత గురుపరంపరలైన మధ్వాచార్య, శంకరాచార్య పీఠములు భూమి మీద గలవు. త్రైతమను పేరుగాని దానిని బోధించువారుగాని లేకుండా పోయారు. ఇట్టి పరిస్థితులలో త్రైతము బయటికి రావడము మన అదృష్టమని తెలియాలి. త్రైతము ప్రకారమే భగవద్గీత, భగవద్గీత ప్రకారమే త్రైతము గలదు. మనము ఇక్కడ క్రొత్తగా చెప్పుకొనుచున్న త్రైత సిద్ధాంతమును గురించి కొద్దిగా వివరించుకొందాము.

పరమాత్మ తప్ప రెండవది లేదనుట అద్వైతము, పరమాత్మ జీవాత్మ రెండూ కలవనుట ద్వైతము. ***పరమాత్మ జీవాత్మకు మధ్యలో ఆత్మగలదని మూడింటిని గూర్చి తెల్పునది త్రైతము.*** ఏ విధముగా భూమికి చెట్టుకు మధ్యలో కనిపించకుండా వేర్లున్నవో, అట్లే పరమాత్మకు జీవాత్మకు మధ్యలో ఆత్మగలదు. భూమికి, చెట్టుకు మధ్యలో వేర్లు ఎంత ప్రాముఖ్యత వహించి యున్నవో, అట్లే పరమాత్మకు, జీవాత్మకు మధ్యలో ఆత్మ ప్రాముఖ్యత వహించి యున్నది. పరమాత్మ సర్వవ్యాపి, అనంతముకాగా ఆత్మ శరీరమంతా వ్యాపించి, శరీరములో ఒక్క స్థానములో గల జీవాత్మ యొక్క జీవనాన్ని సాగిస్తున్నది. వేర్లు లేకపోతే చెట్టు ఎలా లేదో అలాగే ఆత్మ లేకపోతే

జీవాత్మయే ఉండదు. భూమి మీద చెట్టు ఎక్కడున్నా, దానికి తప్పనిసరిగా వేర్లు అనుసంధానమైవుండి చెట్టు జీవనాన్ని సాగించుటకు ఆధారమై ఎట్లున్నవో, అట్లే పరమాత్మ వ్యాపించిన జగతిలో జీవాత్మ ఎక్కడున్నా ఆత్మ అనుసంధానమైవుండి జీవాత్మ జీవనాన్ని సాగించుటకు ఆధారమైవున్నది. *జగతిలో పరమాత్మ, ఆత్మ, జీవాత్మలేని ఆధ్యాత్మికమే లేదు. ఈ విషయమునే వివరిస్తూ క్షరుడని జీవాత్మను, అక్షరుడని ఆత్మను, పురుషోత్తముడని పరమాత్మను గీతలో బోధించారు. జీవాత్మ, ఆత్మలు రెండూ కూటస్థముగా కలిసి ఉన్నాయని, వాటికతీతముగ పరమాత్మ ఉన్నదని, జీవాత్మ ఆత్మలను* ఇద్దరి పురుషులకంటే అతీతముగనున్న పరమాత్మ పురుషోత్తముడని చెప్పబడియున్నది. ఈ విషయము బ్రహ్మవిద్యా శాస్త్రమైన గీతలో పరమాత్మ మాటల రూపముగ చెప్పడమే కాక ప్రతి మానవుడు ఈ విషయము తెలుసుకొనునట్లు, ప్రతి మానవుని హస్తములో జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గుర్తుగా మూడు రేఖలు ముద్రించి పెట్టాడు. ప్రతి మనిషి హస్తములోను మూడురేఖలు ముఖ్యముగా ఉండును. వాటిలో రెండు క్రింది రేఖలకొనలు ఒకదానితో ఒకటి కలిసియుండును. పై రేఖ ఒకటి మాత్రము ప్రత్యేకముగా ఉండడము గమనించవచ్చును. కలిసియున్న రెండు రేఖలు జీవాత్మ, ఆత్మలకు ప్రతీకలుకాగా ప్రత్యేకముగా పైన ఉన్న రేఖ మాత్రము పరమాత్మకు గుర్తుగావున్నది. ఇది ప్రతి హస్తములో ఉండగా, గురువులుగా ఉన్నవారు కూడా దీనిని గమనించలేదంటే, మాయ యొక్క ప్రభావమెంత ఎక్కువగ ఉన్నదో అర్థము చేసుకొనవచ్చును. సృష్ఠి ఆదియందే మానవుని అరచేతిలో మూడు ఆత్మల రహస్యముంచిన పరమాత్మ ద్వాపరయుగ అంత్యములో కూడా అదే విషయమునే గీతలో చెప్పాడు. చేతిలో పెట్టినా, నోటితో చెప్పినా, మానవుడు గ్రహించలేక పోతున్నాడని పూర్వము తెలిసిన పెద్దలు

పురుషున్ని సూచించు లింగాకృతిని దేవాలయములందు ప్రతిష్ఠించి గీతలో చెప్పినట్లు జీవాత్మ, ఆత్మ, పరమాత్మలుగ, పురుషుడు మూడు భాగములై ఉన్నాడని తెలియునట్లు, మూడు విభూతి రేఖలు లింగము మీద తీర్చిదిద్దారు. మూడు ఆత్మల విషయము ప్రతి ఈశ్వర దేవాలయములోనూ ఉండునట్లు చేశారు. కానీ కాలక్రమమున ధర్మమేనాడో అధర్మముగా మారిపోయి ఈశ్వర దేవాలయము కడకు మెడలో పామున్న శివుని ఆలయముగా లెక్కించ బడుచున్నది. ఈశ్వరుడనగా అధిపతియను అర్థము పోయి ఈశ్వరుడే శంకరుడను పెడార్థము మిగిలిపోయినది. ఆదియందు స్వచ్ఛముగానున్న లింగమొకటే ఉన్న ఈశ్వరాలయములో తర్వాత లింగము ప్రక్కన పార్వతి, ఎదురుగ నందిని ప్రతిష్ఠించారు. ఇలా చివరకు ఈశ్వరాలయము శంకరాలయముగా మారి శైవుల దేవాలయమైనది. ఇలా మూడు విభూతి రేఖల అర్థమైన ఆత్మల గుర్తింపు మారిపోయినప్పటికీ అసలు సత్యము స్థిరముగానుండునట్లు మన పెద్దలు ఒక నియమమును ఉంచారు. అదేమనగా ప్రతిరోజు ఉదయము నిద్రలేస్తూనే ఎవరి ముఖము కూడా చూడకుండ మొట్టమొదట తన అరచేతిని చూడాలని చెప్పారు. లేస్తూనే అరచేతిని చూచుట వలన మూడు రేఖలు కనిపిస్తాయని, ఎప్పటికైనా వాటిని గురించి ఆలోచించరా! అని వారి భావమై ఉండవచ్చును. ఈ ఆచారము ఈ కాలములో ఎక్కడైనా మిగిలి ఉన్నప్పటికీ అర్థము తెలుసుకోలేక పోవుచున్నారు. అరచేతిలోనే మూడు ఆత్మలున్నాయని, అరచేతిలోనే అంతా ఉన్నదని, అరచేతిలోనే వైకుంఠముందని, అరచేతిలోనే త్రైత సిద్ధాంతమున్న దను అర్థముతో, ఏ మతములోని వాడైనా నా అభిమతములోనే ఉన్నాడని పరమాత్మ మానవుల చేతిలో మూడు రేఖలు అమర్చాడు.

చేతిలోని మూడురేఖలే శరీరములోని మూడు ఆత్మలని, శరీరము లోని మూడు ఆత్మలనే త్రైతము అంటున్నామని, త్రైతమును తెల్పునదే **త్రైత సిద్ధాంత భగవద్గీత** అని తెల్పుచున్నాము. త్రైత సిద్ధాంతము ముఖ్యముగా మూడు ఆత్మల వివరమును గురించి చెప్పుచూ పోయినది. త్రైతమనినా, మూడు ఆత్మలనినా చదువు వారికి క్రొత్తగా ఉండును. కావున ముందే **"గీతా పరిచయము"** ను చూడవలసిన ఆవశ్యకత గలదు. ఎందుకనగా! ఒక క్రొత్తవానిని మనము నేరుగా పలకరించలేము. వానితో స్నేహము చేయలేము. క్రొత్త వ్యక్తిని పరిచయము చేయడానికి మొదట ఒక మధ్యవర్తి ఉంటే వానితో సులభముగా పరిచయము ఏర్పడగలదు. మధ్యవర్తి యొక్క తెలివిని బట్టి, వాడు తెలిపే దానినిబట్టి, క్రొత్తవాని విషయమంతా మనకు ముందే అవగాహన కాగలదు. ఆ తర్వాత వానితో సులభముగా కలసిమెలసి పోవచ్చును. అలాగే త్రైత సిద్ధాంత భగవద్గీతలోని సారాంశము తెలియాలంటే, దాని అవగాహన కావాలంటే, ముందు గీతా పరిచయమను మధ్యవర్తి కావలసిందే. **'గీతాపరిచయము'** ను చదివిన తర్వాత **'త్రైత సిద్ధాంత భగవద్గీత'** అను సరిక్రొత్త గీత అర్థము కాగలదు. ఈ గీతాపరిచయము మిమ్ములను త్రైతముతో పరిచయము చేయించి, త్రైతమంటే ఏమిటో తెలుపగలదు. గీతాపరిచయమును చదివిన తర్వాత మాచే రచింపబడిన **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** ను చదువగలరని కోరుచున్నాము.



అసత్యమును వేయిమంది చెప్పినా అది సత్యము కాదు,

సత్యమును వేయిమంది కాదనినా అది అసత్యము కాదు.

GEETHA PARICHAYAM



ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణ మందిరము)

చిన్నపాడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

Author :

The Only GURU of Three Religions

The Spiritual Emperor, Thraitha Theorem Originator

Sri Acharya Prabodhananda Yogeeshwarulu